ఉల్లి రైతులను ఆదుకుంటాం

● జాయింట్ కలెక్టర్ నవ్య



ఉల్లి గడ్డలను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ నవ్య

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉల్లి రైతులను అన్నివిధాలుగా ఆదుకుంటామని జాయింట్ కలెక్టర్ నవ్య వెల్లడించారు. శుక్రవారం కర్నూలు మార్కెట్ యార్డులో రైతులు తెచ్చిన ఉల్లి సంచులను జేసీ పరిశీలించారు. కర్నూలు మార్కెట్ యార్డులో ఉల్లిని అమ్మకానికి తెచ్చిన రైతుల నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా క్వింటా రూ.1,200 చొప్పున కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ఈవిషయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని మార్కెట్ కమిటీ సెక్రటరీ జయలక్ష్మి, మార్క్‌ఫెడ్ డీఎం రాజులను ఆదేశించారు. ఇకపై ఒక బస్తా ఉల్లిని రూ.100కు అమ్ముతామని, గోదాము నెంబర్.7లో ఉల్లిని నిల్వ చేసి వ్యాపారులకు విక్రయిస్తామని అన్నారు. నాణ్యత లేని ఉల్లిగడ్డలను మార్క్‌ఫెడ్ ఆదేశాల మేరకు డంప్ చేశామన్నారు. రైతులు, కమీషన్ ఏజెంట్లు పెద్ద మొత్తంలో ఉల్లిని అమ్మకానికి తీసుకురాకుండా తమకు సహకరించాలని విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా మార్కెట్ యార్డులో రైతులకు మధ్యాహ్నంతోపాటు రాత్రి పూట కూడా భోజన సౌకర్యం కల్పించామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు రెహిమాన్, వెంకటేశ్వర్లు, సుందర్ రాజుతోపాటు సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, శివన్న, నగేష్ పాల్గొన్నారు.

రూ.1.54 కోట్లు రైతుల ఖాతాల్లో జమ

● మార్క్‌ఫెడ్ డీఎం రాజు


ఉల్లి రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మార్క్‌ఫెడ్ డీఎం రాజు వెల్లడించారు. ప్రభుత్వం క్వింటాకు రూ.1,200 మద్దతు ధర కల్పించి ఆదుకుంటోందన్నారు. ఇప్పటి వరకు 177 మంది రైతులకు రూ.1.54 కోట్లను వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామన్నారు. మిగిలిన రైతులకు కూడా కొద్ది రోజుల్లోనే వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తామన్నారు. ఉల్లి పంట సాగు చేసిన రైతులు 21 రోజులు గడిచిన తర్వాత పూర్తిగా పక్వానికి వచ్చిన తర్వాతనే మార్కెట్‌కు తరలించాలన్నారు. ఉల్లిని కోసి గ్రామాల్లోనే ఆరబెట్టి గ్రేడింగ్ చేసి కర్నూలు యార్డుకు లేదా ఎమ్మిగనూరు మార్కెట్ యార్డుకు తీసుకురావాలన్నారు. వ్యాపారులు చెల్లించిన మొత్తంతో కలిపి తాము మిగిలిన సొమ్మును చెల్లిస్తామన్నారు. దళారులను నమ్మి మోసపోకూడదని సూచించారు.

ఎర్రమట్టి.. కొల్లగొట్టి..

● కోడుమూరు మండలంలో ఇష్టానుసారంగా తవ్వకాలు
● ప్రభుత్వ ఆదాయానికి గండి
● పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు

7

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటాం



రెవెన్యూలో వసూల్ రాజా

అన్ని ప్రభుత్వ శాఖల్లో కన్నా రెవెన్యూ శాఖ అత్యంత కీలకమైనది. పరిపాలన విభాగంలో కూడా రెవెన్యూ శాఖ గుండెకాయ లాంటిది. కలెక్టరేట్‌లో పని చేసే కొందరు రెవెన్యూ ఉన్నతాధికారులు, ఉద్యోగుల వల్ల జిల్లాలో రెవెన్యూ శాఖ అస్తవ్యస్తంగా మారింది. కూటమి ప్రభుత్వం గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించనుంది. దీనిపై గ్రేడ్-2 వీఆర్వో ఒక్కరు దృష్టి పెట్టాడు. వసూలుకు తెర లేపాడు. ఒక్కొక్కరి నుంచి రూ.10వేల నుంచి రూ.30వేలు వసూలు చేశాడు. సదరు అధికారికి కలెక్టరేట్‌లోని ఏ-సెక్షన్‌కు చెందిన ఓ డీటీ అధికారి అండదండలు ఉన్నాయి. ఇటీవలే ఆ గ్రేడ్-2 వీఆర్వోను కలెక్టర్ కార్యాలయానికి సమీపంలోని ఓ సచివాలయానికి ఆ డీటీనే బదిలీ చేయించినట్లు తెలిసింది. ఆ వీఆర్వో మాటే వేదం.. చెప్పిందే శాసనంగా కొనసాగుతోంది. వీరిద్దరూ కలిసి రెవెన్యూ శాఖను శాసిస్తున్నారు.

● అక్కడ అతడి మాటే వేదం.. చెప్పిందే శాసనం
● గ్రేడ్-2 నుంచి గ్రేడ్-1 వీఆర్వోగా పదోన్నతులకు ముడుపులు
● ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల నుంచి రూ.30వేల వరకు వసూలు
● గ్రేడ్-1 వీఆర్వోలు అనధికారికంగా ఆర్ఐలుగా చెలామణి
● విధులు నిర్వహించకుండానే వేతనాలు
● చక్రం తిప్పుతున్న ఏ-సెక్షన్‌లోని డీటీ

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ శాఖలో జరుగుతున్న పదోన్నతులపై వసూల్ రాజా దృష్టి పెట్టాడు. ప్రభుత్వం అన్ని శాఖల్లో పదోన్నతుల ప్రక్రియకు చర్యలు చేపట్టింది. అందులో భాగంగా జిల్లాలో 150మంది గ్రేడ్-2 వీఆర్వోలకు గ్రేడ్-1 వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించనుంది. నగరంలోని కలెక్టరేట్ సమీపాన గల సచివాలయంలో పని చేస్తున్న ఒక గ్రేడ్-2 వీఆర్వో పదోన్నతులు పొందుతున్న కొంతమంది వీఆర్వోలతో ఒక్కొక్కరి నుంచి రూ.10వేలు నుంచి రూ.30వేల వరకు వసూలు చేశాడు. ఇటీవల గ్రేడ్-2 వీఆర్వో బదిలీలలో కలెక్టరేట్‌లోని ఏ-సెక్షన్‌లో పని చేస్తున్న ఏ-1 డిప్యూటీ తహసీల్దార్ వసూల్ రాజా గ్రేడ్-2 వీఆర్వోకు కలెక్టరేట్ సమీపాన సచివాలయంలో పోస్టింగ్ ఇప్పించాడు. ప్రస్తుతం ఆగ్రేడ్-2 వీఆర్వో కలెక్టరేట్ రెవెన్యూ కార్యాలయాన్ని శాసిస్తున్నాడు. డీఆర్వో కార్యాలయంలో పని చేసే రెవెన్యూ అధికారులు కలెక్టరేట్‌లో జరిగే చిన్న కార్యక్రమాలకు కూడా మండల స్థాయి నుంచి రూ.15వేలు ఇటీవల వసూలు చేశారు.

ఏ సెక్షన్‌లోని ఏ1 డీటీ నుంచి

కలెక్టరేట్‌లోని రెవెన్యూ కార్యాలయంలో ఏఫైల్ అయినా ఏసెక్షన్‌లోని ఏ1 డిప్యూటీ తహసీల్దార్(డీటీ) అనుమతి లేనిదే కదలని పరిస్థితి నెలకొంది. ఇక్కడ నామమాత్రపు అధికారిక హోదాలో కలెక్టరేట్ పరిపాలన అధికారి కొనసాగడం కొసమెరుపు. వసూల్‌రాజా గ్రేడ్-2 వీఆర్వోకు ఏ-1 డీటీలు అండదండలు ఉన్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. కొన్ని అధికారిక ఫైల్ సైతం ఏ-1 టీటీ కనుసైగల్లో పరిష్కారం అవుతున్నాయి.

గ్రేడ్-1 వీఆర్వోలు..

జిల్లాలోని తహసీల్దార్ కార్యాలయంలో గ్రేడ్-1 వీఆర్వోలు అనధికారికంగా మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు(ఆర్ఐ)గా చెలామణి అవుతున్నారు.

మిగతా 6వ పేజీలో

సీటు రాక.. చదువు సాగక..!



పత్తి పొలంలో పనిచేస్తున్న విద్యార్థిని జెస్సీ

చదువుకోవాలని ఉంది ఆ చిన్నారికి.. చదివించే స్థోమత తల్లిదండ్రులకు లేదు. పక్క ఊరికి వెళ్లాలంటే పైసలు లేవు. వసతిగృహంలో సీటు రాక.. చదువు ముందుకు సాగలేదు. గత్యంతరం లేక పత్తి పొలంలో కూలిగా మారింది జెస్సీ అనే విద్యార్థిని. మంత్రాలయం మండలం బూదూరు గ్రామానికి చెందిన మీనిగ కుమార్, సంతోషమ్మలకు ముగ్గురు సంతానం. వీరిది నిరుపేద దళిత కుటుంబం. గ్రామంలో సెంటు పొలం లేదు. వలస వెళ్తేగాని కుటుంబం గడవని పరిస్థితి. ఏదిఏమైనా మొక్కవోని సంకల్పంతో ముగ్గురు పిల్లలను చదివించి ప్రయోజకులను చేయాలన్న ఆ దంపతులు కలలు కంటున్నారు. పెద్ద కుమారుడు ప్రభాస్ ఏడో తరగతి నందవరం ప్రభుత్వ హాస్టల్‌లో ఉంటు చదువుతున్నాడు. మూడో కూమార్తె మను గ్రామంలోనే ప్రభుత్వం పాఠశాలలో నాలుగో తరగతి చదువుతోంది. రెండో కుమార్తె జెస్సీ గతేడాది ఐదో తరగతి పూర్తిచేసింది. గ్రామంలో ఐదో తరగతి వరకే ఉంది. ఆరో తరగతిలో చేర్పించేందుకు చిలకలడోణలో ఉన్న కేజీబీవీలో దరఖాస్తు చేశారు. సీటు రాలేదు. జిల్లా ఉన్నతాధికారులను కలిసినా ప్రయోజనం లేకుండాపోయింది. వేరే ఊర్లో పెట్టి చదివించే స్థోమత ఆ కుటుంబానికి లేకపోవటంతో తమ వెంటే పత్తి పనులకు తీసుకెళ్లారు. తెలంగాణలో నెల రోజులు పత్తి పొలంలో పనులు చేసి వర్షాలు ఉండటంతో రెండు రోజుల క్రితం స్వగ్రామానికి చేరుకున్నారు. చదువు కోవాలని ఉంది.. కేజీబీవీలో సీటు ఇప్పిస్తే చదువుకుంటానని జిల్లా అధికారులను ఆ విద్యార్థిని వేడుకుంటోంది.

● మంత్రాలయం, ఆంధ్రజ్యోతి

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● కలెక్టర్ సిరి



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అధికారులు

కర్నూలు కలెక్టరేట్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పీజీఆర్ఎస్ అర్జీలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సిరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి పీజీఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, యూరియా సరఫరా, ఉల్లి, హౌసింగ్, ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటు కోసం భూమి గుర్తింపు తదితర అంశాలపై మండల స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు కోడుమూరు, ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల్లో త్వరితగతిన భూమిని కేటాయించాలని ఆయా మండలాల తహసీల్దార్లను ఆదేశించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్-2 కు సంబంధించి రూపొందించిన అంగీ కార్-2025 పోస్టర్లను కలెక్టర్, అధికారులు ఆవిష్కరించారు. ఈకాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ డాక్టర్ నవ్య, డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, జడ్పీ సీఈవో నాసరరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యలే శరణ్యమా..!

● దీనావస్థలో ఉల్లి రైతులు
● రూ.30 లక్షల దాకా అప్పులు
● దినదిన గండంగా జీవిస్తున్న అన్నదమ్ముళ్లు
● జీవాలకు గ్రాసమైన ఉల్లి పంట



పొలంలోనే వదిలేసిన రైతు కిందిగేరి చిన్న హనుమప్ప పొలం



కోసిగి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఒకే కుటుంబానికి చెందిన నలుగురు అన్నదమ్ముళ్లు మూడేళ్లుగా ఉల్లి పంటను సాగుచేశారు. సుమారు రూ.30లక్షలు అప్పుల పాలై ఆత్మహత్యలే శరణ్యమంటున్నారు. అప్పులు తీర్చే మార్గం లేక.. పొలాలు పండించలేక.. అప్పుల వారి భయంతో ఇండ్లకు వెళ్లలేక బిక్కుబిక్కుమంటూ గుడిలో తలదాచుకుంటున్నారు. దేవుడా.. మా అప్పులు తీర్చే మార్గం చూపు స్వామీ అంటూ వేడుకుంటున్నారు. కోసిగిలోని సిద్దప్పపాలెం 7వ వార్డుకు చెందిన ఉల్లి రైతులు కిందిగేరి చంద్ర, అంజినేయ, పెద్ద హనుమప్ప, చిన్న హనుమప్ప అనే నలుగురు అన్నదములు. వీరికి 12 ఎకరాల భూమి ఉంది. ఈ 12 ఎకరాల్లో పాత అప్పులు తీర్చాలని ఈ ఏడాది కూడా ఉల్లి పంటను సాగు చేశారు. ఈ ఏడాది కూడా ధర లేకపోవడంతో గతంలో ఉల్లి మిగిల్చిన రూ.15 లక్షల అప్పు.. ఈ ఏడాది రూ.15లక్షలు కలిపి మొత్తం రూ.30 లక్షలు మట్టిపాలైందని ఆ రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పంటను కోసి గ్రేడింగ్ చేసి అమ్మడానికి కూడా డబ్బులు లేకపోవడంతో 12ఎకరాల ఉల్లి పంటను పొలంలోనే వదిలేశారు. మరో పంట వేయడానికి కూడా చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో ఇటు పొలానికి వెళ్లక.. ఇంట్లో ఉండక.. సతమతమవుతూ అప్పులభయంతో గుడిలో తలదాచుకుంటున్నారు. 12 ఎకరాల ఉల్లి పంటను మూగజీవాలకు గ్రాసంగా వదిలేశారు. ప్రభుత్వమే మమ్మల్ని, మా కుటుంబాన్ని ఆదుకోవాలని, ఆ నలుగురు రైతులు వేడుకుంటున్నారు.

విద్యార్థులతో వైసీపీ రాజకీయం

● అంతంత మాత్రంగానే మెడికల్ కాలేజీ ముట్టడి
● కార్యకర్తలు నిల్.. విద్యార్థులు ఫుల్

ఆదోని రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నాయకులు తమ స్వార్థం కోసం విద్యార్థులతో రాజకీయాలు చేస్తున్నారు. వైద్య కళాశాల ముట్టడికి ఐదు నియోజకవర్గాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్దగా రాలేదు. దీంతో విద్యార్థులపై ఆధారపడ్డారు. వైసీపీ ఆధ్వర్యంలో పీపీపీ పద్ధతిని వ్యతిరేకిస్తూ శుక్రవారం ఆరేకల్లు సమీపంలో నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు, ఎమ్మిగనూరు నుంచి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. వైసీపీ నాయకుల రాజకీయ ఆలోచనలతో పీపీపీ విధానాన్ని సాకు చూపుతూ విద్యార్థులతో వైసీపీ జెండాలు, వైసీపీ జగన్ ప్లకార్డులు ప్రదర్శించారు. వారితో జై జగన్ అంటూ నినాదాలు చేయించారు. పీపీపీ విధానాన్ని వెనక్కి తీసుకునేంత వరకు ఉద్యమం చేస్తూనే ఉంటామని ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వానికి మెడికల్ కళాశాలను పీపీపీ ద్వారా నిర్వహించాలని ఆలోచన రావడమే దూరదృష్టకరమని మాజీ ఎంపీ బుట్టా రేణుక పేర్కొన్నారు. అసెంబ్లీలో మీకు మీరు సోదులు చెప్పుకుంటూ, కాలక్షేపం చేస్తున్నారని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి విమర్శించారు.



వైసీపీ జెండాలతో విద్యార్థులు

మల్లన్నను దర్శించుకున్న చైర్మన్ రమేశ్ నాయుడు



చైర్మన్‌కు స్వాగతం పలుకుతున్న ప్రజా సంబంధాల అధికారి

శ్రీశైలం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భ్రమరాంబ, మల్లికార్జున స్వామిని శుక్రవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేశ్ నాయుడు దర్శించుకున్నారు. ముందుగా నూతన చైర్మన్‌కు దేవస్థానం ప్రజా సంబంధాల అధికారి శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి సాదర స్వాగతం పలికారు. చైర్మన్‌గా రమేశ్ నాయుడుకు అవకాశం కల్పించడంతో కృతజ్ఞతగా బీజేపీ నాయకులు గంగాధర మండపం వద్ద కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం చైర్మన్ స్వామి, అమ్మవార్లకు పూజలు నిర్వహించారు. తదుపరి ఆలయ ప్రాకారమండపంలో వేదపండితులు వేద ఆశీర్వచనమివ్వగా, అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ అధికారులు స్వామి వారి శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదంతో పాటు స్వామి, అమ్మవార్ల చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం నందినికేతన్ అతిథి గృహం వద్ద రమేశ్ నాయుడు విలేకరులతో మాట్లాడుతూ శ్రీశైలం దేవస్థానం చైర్మన్‌గా ఎన్నిక చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, వైద్య శాఖమంత్రి సత్యకుమార్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పదవీ స్వీకారం అనంతరం శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు.

న్యూడ్ కాల్స్‌తో వలపు వల

● తక్కువ ధరకే పొలాలు అమ్ముతామని మోసం
● రూ.3.80 కోట్లు వసూలు ● ముగ్గురు నిందితుల అరెస్టు



నిందితుల అరెస్టును చూపుతున్న సీఐ నాగరాజరావు

కర్నూలు క్రైం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పలు మోసాలకు పాల్పడుతున్న నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితులు మల్లేష్ (కల్వకుర్తి, నాగర్ కర్నూలు), పేరుమాళ్ల మేరీ (కల్వకుర్తి,నాగర్ కర్నూలు), మల్లిక అలియాస్ లిల్లి (నల్లగొండ జిల్లా, ప్రస్తుతం కల్వకుర్తి, నాగర్‌కర్నూలు)లను అరెస్టు చేసినట్లు సీఐ నాగరాజరావు తెలిపారు. నిందితులు సులభంగా డబ్బులు సంపాదించాలనే ఆశతో సోషల్ మీడియా వేదికగా పలు అక్రమాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. సంయుక్తారెడ్డి అనే పేరుతో ఒక ట్విట్టర్ అకౌంటు ఓపెన్ చేసి న్యూడ్ వీడియో కాల్స్ ద్వారా ప్రజలకు ఎర వేస్తున్నట్లు గుర్తించారు. కర్నూలు చెందిన ఓ వ్యాపారి వీరి వలలో చిక్కుకున్నాడు. ఆ వ్యాపారిని న్యూడ్ వీడియో కాల్స్ ద్వారా ఆకర్షించి తక్కువ ధరకే విలువైన పొలాలు అమ్ముతామని నమ్మించారు. ఇలా పలు దఫాలుగా ఆ వ్యాపారిని నమ్మించి, బెదిరించి సుమారు రూ.3.80 కోట్లు వసూలు చేశారు. ఈ సొమ్ముతో రెండు కార్లు, మోటారు సైకిళ్లు, బంగారు ఆభరణాలు కొనుగోలు చేశారు. మరికొంత సొత్తుతో జల్సా చేశారు. నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కార్లు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. ప్రజలు ఇలాంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీఐ విజ్ఞప్తి చేశారు.

డాక్యుమెంట్ రైటర్ల 'పెన్‌డౌన్'



నిరసన చేస్తున్న రైటర్లు

కల్లూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర దస్తావేజు లేఖర్ల సంఘం పిలుపులో భాగంగా జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం ముందు డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్ చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆస్తుల క్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్లు పూర్తిగా నిలిచిపోవడంతో, జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు వెలవెలబోయాయి. కర్నూలు, కల్లూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒక్క రిజిస్ట్రేషన్ జరగకపోవడం గమనార్హం. డాక్యుమెంట్ రైటర్ల సంఘం నాయకులు మాట్లాడుతూ నూతన విధానాల వల్ల ఆస్తుల రిజిస్ట్రేషన్లు, కార్డ్‌ప్రైమ్ సాఫ్ట్‌వేర్‌లో సాంకేతిక లోపాల వల్ల తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నామని కర్నూలు దస్తావేజు లేఖర్ల సంఘం నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఆధార్‌కు మొబైల్ నెంబరు లింకు అనుసంధానమై ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందని ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్క దస్తావేజుకు 7 ఓటీపీలు చెప్పాలని ప్రజల అకౌంట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రజలందరికీ అర్థంకాని పీడీఈ విధానంలో లోపాలను మార్పులు చేయాలన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తి అయిన తర్వాత మ్యూటేషన్ ప్రక్రియ జరగాలని, ఆటో మ్యూటేషన్ విధానంలో లోపాలను గమనించి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా స్లాట్ బుకింగ్ విధానంలో లోపాలను సరిచేయాలని, రీస్లాట్ బుకింగ్‌కు మరలా నగదు కట్ట కుండా ఆప్షన్ పెట్టాలన్నారు. ఈస్టాంపు విధానాన్ని తొలగించి నాన్‌జ్యుడీషియల్ విధానాన్ని కొనసాగించాలని రైటర్లు కోరారు. ఎస్ఏ.రహమాన్, రఫీక్, చందు, రామకృష్ణ, నాగరాజు, గోపాల్, జగదీశ్, భాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఫైరింగ్‌లో ప్రతిభ

● మొదటి స్థానంలో నిలిచిన కర్నూలు ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల విద్యార్థి



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): జాతీయ స్థాయి ఫైరింగ్ విభాగంలో ఎండీ నాగరాజు మొదటి స్థానం పొందారు. శుక్రవారం ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థిని ప్రిన్సిపాల్ ఇందిరా శాంతి అభినందించారు. ఆమె మాట్లాడుతూ బీకాం 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్థి న్యూఢిల్లీలో నిర్వహించిన థల్ సైనిక్ క్యాంప్‌లో పాల్గొని, ఫైరింగ్ విభాగంలో మొదటి స్థానం కైవసం చేసుకున్నారని తెలిపారు. ఎన్‌సీసీ క్యాడెట్‌గా కొనసాగుతూ పలు రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాంపుల్లో పాల్గొని బహుమతులను అందుకున్నారు. ఏపీ, తెలంగాణ, రాష్ట్ర స్థాయి ఎయిర్ కమాండర్ ఆఫీసర్ శ్రీనర్సింగ్ సైలనీ, వైస్ ప్రిన్సిపాల్ జె.హేమంత్ ఎ.సత్యనారాయణ, డాక్టర్ డి.నాగన్న, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెవెన్యూలో వసూల్ రాజా

5వ పేజీ తరువాయి

జీవో.నెం.154 ప్రకారం గ్రేడ్-1 వీఆర్వోలకు 2021లో సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. ఈమేరకు జిల్లాలో 50 మంది పదోన్నతులు పొందారు. సీనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతులు పొందిన వారు 154 జీవోలోని రూల్.నెం.-4(సీ) ప్రకారం సీపీటీ, సర్వే పరీక్షలను రెండేళ్లలోపు కచ్చితంగా ఉత్తీర్ణత పొందాలి. ఉత్తీర్ణత సాధించని రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్లు తిరిగి యధాస్థానంగా గ్రేడ్-1 వీఆర్వోలుగా కొనసాగాలి. జిల్లాలో దాదాపు ప్రభుత్వ నిబంధనల ప్రకారం సీపీటీ సర్వే పరీక్షల ఉత్తీర్ణతకాని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు 11 మంది ఉన్నారు. వీరు రెవెన్యూ శాఖలోని అధికారుల అండదండలు ఉండటంతో నేటికీ తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐలుగా కొనసాగుతుండటం కొసమెరుపు. రెవెన్యూ అధికారులు ప్రశ్నించకపోవడంతో అనధికారిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఇష్టానురాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఉత్తీర్ణత సాధించని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను తొలగిస్తే జిల్లాలోని సీపీటీ, సర్వే పరీక్షలు ఉత్తీర్ణత పొందిన కిందిస్థాయి గ్రేడ్-1 వీఆర్వోలకు పదోన్నతులు లభించే అవకాశం ఉంది.

విచారణ జరిపిస్తాం



ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం. అనధికారికంగా చెలామణి అవుతున్న మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లను తొలగిస్తాం. మ్యాపింగ్, బయోమెట్రిక్ లేని వారికి త్వరలో మ్యాపింగ్, బయోమెట్రిక్ కల్పిస్తాం.

● వెంకట నారాయణమ్మ, డీఆర్వో, కర్నూలు

40 మంది గ్రేడ్-1 వీఆర్వోలు..

ప్రభుత్వం ఇటీవల జీవోఎంఎస్.నెం.4ను విడుదల చేసింది. దీని ప్రకారం రెండు, లేదా మూడు సచివాలయాలను ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. ఒక క్లస్టర్‌కు ఒక వీఆర్వో విధులు నిర్వహిస్తారు. మున్సిపాలిటీల్లో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దాదాపు 40మంది గ్రేడ్-1వీఆర్వోలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఏదో ఒక సచివాలయంలో విధులు నిర్వహించకుండా గాలిలో తిరుగుతూ నెల నెలా జీతాలు తీసుకుంటూ ప్రజాధనాన్ని వృథా చేస్తున్నారు. మున్సిపాలిటీల్లో గ్రేడ్-2 వీఆర్వోలకు కమిషనర్ డీడీవోగా ఉంటారు. గ్రేడ్-1 వీఆర్వోలకు సంబంధిత తహసీల్దార్ డీడీవోగా వ్యవహరిస్తారు. మున్సిపాలిటీలలో పనిచేసే గ్రేడ్-1 వీఆర్వోలకు ఎటువంటి మ్యాపింగ్‌గానీ, బయోమెట్రిక్ గానీ లేకపోవడంతో తహసీల్దార్ కార్యాలయాలకు హాజరు కావడం లేదనే ఆరోపణలు న్నాయి. డీఆర్వో కార్యాలయంలో పనిచేసే వివిధ సెక్షన్లలో పనిచేసే రెవెన్యూ అధికారులు సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలను ఇబ్బంది కలగజేస్తున్నారు. సమస్యలపై రెవెన్యూ ఉన్నతాధికారులకు తెలియజేస్తే ఇక్కడ నేను చెప్పేదే వేదం.. నా మాటే శాసనమని ఒక రెవెన్యూ ఉన్నతాధికారి చెప్పడం కొసమెరుపు.

అక్కినేనికి అక్షరాలతో చిత్రాంజలి

నంద్యాల కల్చరల్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): నంద్యాలకు చెందిన ప్రముఖ చిత్రకారుడు చింతలపల్లె కోటేశ్ అక్కినేని నాగేశ్వరరావు జయంతి సందర్భంగా ఎ3 సైజు డ్రాయింగ్ చార్ట్ మీద పెన్నుతో డ్రాయింగ్ వేశారు. అక్కినేని నటించిన 250 సినిమా పేర్లతో, ఆయన జీవిత చరిత్రలోని ముఖ్యమైన అంశాలతో, అలాగే ఆయన అందుకు అవార్డుల పేర్లకు సంబంధించి తెలుగు అక్షరాలతో అక్కినేని చిత్రాన్ని వేశారు. ఇలా కోటేశ్ తన చిత్రంతో నాగేశ్వరరావుకు నివాళి అర్పించారు.





250 సినిమా పేర్లు, అవార్డుల పేర్లతో అక్కినేని నాగేశ్వరరావు చిత్రం

సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

● ఉరి తాళ్లకు వేలాడుతూ వీఆర్ఏల నిరసన

నందికొట్కూరు రూరల్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): సమస్యలను తక్షణమే పరిష్కరించాలని గ్రామ రెవెన్యూ సేవకులు డిమాండ్ చేశారు. నందికొట్కూరులోని తహసీల్దార్ కార్యాలయం గ్రామ సేవకులు దీక్షా శిబిరం వద్ద ఉరితాళ్లకు వేలాడుతూ వినూత్నంగా నిరసన చేపట్టారు. గ్రామ రెవెన్యూ సేవకుల సంఘం జిల్లా నాయకులు మహేశ్, శివన్న, దర్గయ్య మాట్లాడుతూ తమను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అలాగే అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోలుగా, అటెండర్లుగా, వాచ్‌మన్లుగా, డ్రైవర్లుగా పదోన్నతులు కల్పించాలన్నారు. నామినీలుగా ఉంటూ వీఆర్ఏలుగా పనిచేస్తున్న వారిని గ్రామ రెవెన్యూ సహాయకులుగా క్రమబద్ధీకరించాలని, లేకపోతే పెద్దఎత్తున నిరసనలు తెలుపుతామన్నారు. కార్యక్రమంలో మాధవి, రంగస్వామి, శ్రీనివాసులు, మహేశ్వరుడు, సుజాత, సుధాకర్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన గ్రామ రెవెన్యూ సేవకులు పాల్గొన్నారు.



నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉరితాళ్లకు వేలాడుతూ నిరసన తెలుపుతున్న వీఆర్ఏలు

పత్తి ధర క్వింటా రూ. 7,659

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డు శుక్రవారం తెల్ల బంగారంతో కళకళలాడింది. ఖరీఫ్ సీజన్‌లో సాగైన పత్తి చేతికి అందడంతో రైతులు విక్రయించుకునేందుకు కొత్త పత్తిని భారీగా తీసుకొచ్చారు. పత్తి ధర ఆశాజనకంగా ఉండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. కొత్త పత్తి మార్కెట్‌కు రావడంతో దుకాణాల ముందు కమీషన్ ఏజెంట్లు పూజలు చేసి విక్రయాన్ని ప్రారంభించారు. రైతులు ఇంటి వద్దే పత్తిని బాగా ఆరబెట్టు కొని విక్రయానికి తీసుకురావాలని మార్కెట్ యార్డ్ కార్యదర్శి గోవింద్ సూచించారు. 7,587 క్వింటాళ్ల పత్తి మార్కెట్ యార్డ్‌కు విక్రయానికి రాగా క్వింటాలు గరిష్ఠ ధర రూ.7,659, మధ్యస్థం రూ.7,389, కనిష్ఠం రూ. 4,019 పలికింది.

దసరా ఉత్సవాలకు నారా లోకేశ్‌కు ఆహ్వానం



మంత్రి నారా లోకేశ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఈవో శ్రీనివాసరావు

శ్రీశైలం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలంలో జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని మంత్రి నారాలోకేశ్‌ను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి, ఈవో శ్రీనివాసరావు ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికను అందించారు. ఈనెల 22నుంచి అక్టోబరు 2 వరకు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు. అనంతరం శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేశారు.

వేటకొచ్చారు..!

● కృష్ణా తీరానికి చేరుకున్న మత్స్యకారులు
● వైజాగ్, కాకినాడ నుంచి వస్తున్న జాలర్లు
● నది సమీపంలో గుడారాలు ఏర్పాటు

పగిడ్యాల, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): చేపల వేటకు సమయం ఆసన్నమైంది. కృష్ణా నదిలో చేపల వేట కొనసాగించేందుకు దళారీ మత్స్యకారులు సిద్ధమౌతున్నారు. విశాఖపట్నం, కాకినాడ నుంచి మత్స్యకారులు వాహనాలలో చేపల వల, బోట్లతో శుక్రవారం నెహ్రూనగర్ సమీపంలోని కృష్ణా నదీతీరానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నది సమీపంలోని చుట్టుపక్కల ప్రాంతాల్లో గుడారాలు ఏర్పాటు చేసుకొని నిషేధిత వలలతో వేట కొనసాగిస్తారు. ప్రతి ఏటా నెహ్రూనగర్, ప్రాతకోట, ముచ్చుమర్రి గ్రామాలకు చెందిన కొంతమంది దళారులు నదిలో చేపలను పట్టేందుకు విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడకు చెందిన మత్స్యకారులతో ఒప్పందం చేసుకుంటారు. కొంతమంది కూలీలను ఇక్కడికి తీసుకువచ్చి చేపలు పట్టి ఇతర ప్రాంతాలకు తరలిస్తారు. నదిలో నీరు తగ్గిపోయినప్పుడు నదీతీర ప్రాంతాలకు చెందిన లైసెన్సు కలిగిన మత్స్యకారులు డిసెంబరు, జనవరి నెలలో చేపల వేట కొనసాగించి జీవనం సాగిస్తారు. దళారీ మత్స్యకారులు రెండు నెలల ముందుగానే ఇక్కడికి వచ్చి నిషేధిత వలలతో వేట సాగించడంతో మత్స్యసంపద తగ్గిపోయ్యే ప్రమాదం ఉందని లైసెన్స్‌లు కలిగిన మత్స్యకారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని దళారీ మత్స్యకారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



వాహనాల్లో ఇంజన్‌బోటు తీసుకొని చేపల వేటకు వస్తున్న మత్స్యకారులు

మాతాశిశు మరణాలను అరికట్టాలి: కలెక్టర్



మాట్లాడుతున్న కలెక్టర్ రాజకుమారి

నంద్యాల హాస్పిటల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మాతా-శిశు మరణాలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మొదటి త్రైమాసికంలో జరిగిన మాతా-శిశుమరణాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఏ ఒక్క మరణం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని వైద్య, స్త్రీ శిశు సంక్షేమ అధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణి సురక్షిత ప్రసవానికి హామీ ఇవ్వడం, శిశువుల ఆరోగ్య రక్షణ కల్పించడం వైద్య, శిశుసంక్షేమశాఖలు ప్రాధాన్యం ఇచ్చి వైద్య సేవలు అందించాలన్నారు. జిల్లాలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు ఒక మాతృ మరణం, మూడు శిశు మరణాలు జరగడం విచారకరమన్నారు. కుటుంబ సభ్యులకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పించకపోవడం వల్లనే మరణాలు సంభవిస్తున్నాయన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో వెంకటరమణ, స్త్రీ, శిశు సంక్షేమ అధికారి లీలావతి, డీసీహెచ్ఎస్ ఓ.లలిత, డీఐవో సుదర్శన్‌రావు పాల్గొన్నారు.

22 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



కొత్తపల్లి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొలనుభారతి పుణ్యక్షేత్రంలో దసరా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 22 నుంచి అక్టోబరు 2వ తేదీ వరకు దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రామలింగారెడ్డి శుక్రవారం తెలిపారు. ఈవో మాట్లాడుతూ ఈ నెల 22న బాలత్రిపుర సుందరీదేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇస్తారని చెప్పారు. 23న గాయత్రీదేవి, 24న అన్నపూర్ణ దేవి, 25న కాత్యాయనీ అమ్మవారుగా, 26న మహాలక్ష్మీదేవి, 27న లలితా త్రిపుర సుందరీదేవిగా దర్శనమిస్తారని తెలిపారు. 28న మహా చండీ దేవి, 29న సరస్వతీదేవి (మూల నక్షత్రం), 30న దుర్గాదేవి అలంకరణ, అక్టోబరు 1న మహిషాసుర మర్దిని దేవి, 2వ తేదీ రాజరాజేశ్వరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇస్తారని చెప్పారు. రోజూ అమ్మవారికి నూతన వస్త్రాలంకరణతో పాటు ప్రత్యేక పూజలు, చిన్నారులకు అక్షరాభ్యాస క్రతువులు ఉంటాయని తెలిపారు.

నందవరం చౌడేశ్వరి ఆలయంలో...



బనగానపల్లె, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నందవరం గ్రామంలో వెలసిన కాశీవిశాలాక్షి ప్రతి రూపం చౌడేశ్వరిదేవి ఆలయంలో ఈనెల 22వ తేదీ నుంచి అక్టోబరు నెల 2వ తేదీ వరకు దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసులు శుక్రవారం తెలిపారు. 22వ తేదీన శైలపుత్రికగా, 23న బ్రహ్మచారిణిగా, 24న చంద్రఘంట అలంకారం 25న కూష్మాండదేవి, 26న స్కందమాత, 27న కాత్యాయినిదేవి, 28న కాళరాత్రిదేవి, 29న మహాగౌరి, 30న మహాదుర్గదేవి, అక్టోబరు నెల 1వ తేదీన సిద్ధిధాత్రిదేవి, 2వ తేదీన చౌడేశ్వరిదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు.

దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం

మహానంది ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి



మహానంది, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు మహానంది ఆలయం ముస్తాబైంది. శివకామేశ్వరీ అమ్మవారికి దసరా సందర్భంగా ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన ఉత్సవాల ఏర్పాట్లపై ఆంధ్రజ్యోతితో మాట్లాడారు. 22 నుంచి అక్టోబరు రెండో తేదీ వరకు దసరా ఉత్సవాలు కొనసాగుతాయి. మొత్తం పదకొండు రోజుల పాటు మహానందిలో ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి. 22న తొలి రోజు అమ్మవారు బాల త్రిపుర సుందరిదేవిగా దర్శనమిస్తారు. 23న మహాగౌరి, 24న అన్నపూర్ణేశ్వరి, 25న రాజరాజేశ్వరీ, 26న లలిత త్రిపురసుందరిదేవి, 27న మహాలక్ష్మి,28న గాయత్రి, 29న సరస్వతీ దేవి, 30న మహిషాసురమర్ధిని, అక్టోబరు 1న కామేశ్వరీదేవి, 2న శివ కామేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారి దర్శనం ఉంటుంది. ప్రతి రోజు అమ్మవారి ప్రధాన ఆలయంలో అర్చకులు ప్రాతఃకాల పూజలతో పాటు కుంకుమార్చన, యాగశాల మండపంలో హోమాలు తదితర కైంకర్యాలు నిర్వహిస్తాం. శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ ఏడాది ప్రత్యేకంగా ఆలయ ప్రధాన గోపురాలకు ప్రాకార మండపాలకు విద్యుద్దీపాలతో అలంకరించాం. అమ్మవారికి ప్రత్యేక పూల అలంకరణ కోసం చిత్తూరు జిల్లా అంబూరు నుంచి ప్రత్యేకంగా పిలిపించి టెండర్ ప్రక్రియ ద్వారా కాంట్రాక్ట్ పనులను అప్పగించాం. ప్రతిరోజు అమ్మవారి మూలవిరాట్‌కు ప్రత్యేక అలంకార దర్శనంతో పాటు సాయంత్రం సహస్రదీపాలంకరణ సేవ, గ్రామోత్సవం, ఉత్సవం ముందు చిన్నారుల కోలాటం, భరతనాట్యంతో పాటు కాలక్షేపం కోసం హరికథ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భజనలను ఏర్పాటు చేశాం. దసరా పర్వదినం రోజున అమ్మవారి నిజరూప అలంకరణతో దర్శనం కల్పిస్తూ మహానంది పురవీధుల్లో గ్రామోత్సవం, క్షేత్రానికి సమీపంలోని ఈశ్వర్‌నగర్ కాలనీలోని జమ్మి చెట్టు వద్ద శమీ పూజను నిర్వహిస్తామని ఈఓ తెలిపారు.

మేళిగనూరులో కీరవాణి సందడి

● రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు



మేళిగనూరు యువకులతో మాట్లాడుతున్న కీరవాణి

కౌతాళం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో తుంగభద్ర ముఖద్వారమైన మేళిగనూరులో శుక్రవారం ప్రముఖ సినిమా సంగీత దర్శకుడు ఎం.ఎం కీరవాణి సందడి చేశారు. తుంగతీరాన శ్రీరాముడు ప్రతిష్ఠించిన దేవాలయం శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంను సందర్శించి స్వామి వారికి పూజలు చేశారు. కీరవాణి వచ్చిన విషయం తెలుసుకున్న గ్రామ యువకులు అక్కడికి చేరుకుని ఆయతో ఫొటోలు తీసుకునేందుకు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా కీరవాణి మాట్లాడుతూ చిన్నప్పుడు తాము ఈ ప్రాంతంలో నివసించామన్నారు. తాను కూడా ఇక్కడ సొంత ఖర్చుతో ఆంజనేయ స్వామి దేవాలయంను నిర్మించినట్లు తెలిపారు. అక్కడ కూడా పూజలు చేపట్టి కొద్ది సేపు యువకులతో మాటలు కలిపి సరదాగా అందరిని నవ్వించారు.

మంత్రాలయంలో కర్ణాటక హైకోర్టు జడ్జి

మంత్రాలయం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కర్ణాటక రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ హెచ్‌పీ సందేష్ శుక్రవారం రాత్రి మంత్రాలయంకు వచ్చారు. పద్మనాభ వీఐపీ గెస్ట్‌హౌస్ వద్ద ఈయనకు మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్లు ఎస్ కే శ్రీనివాసరావు, వెంకటేష్‌జోషి, సురేష్ కోణాపూర్, శ్రీపతి ఆచార్, ఐపీ నరసింహామూర్తి ఘనంగా స్వాగతం పలికారు. రాత్రి మంత్రాలయంలోనే బసచేసి శనివారం ఉదయం గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి విశేష పూజలు చేయనున్నారు. కార్యక్రమంలో మంత్రాలయం సీఐ రామాంజులు, జయతీర్థ ఆచార్, వ్యాసరాజాచార్, ఆంజినేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా నైపుణ్యం ప్రదర్శించండి



విజేతలతో డీఎస్‌డీవో హర్షవర్ధన్

కర్నూలు స్పోర్ట్స్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు క్రీడానైపుణ్యం ప్రదర్శించాలని జిల్లా అథ్లెటిక్ సంఘం చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు. కర్నూలు డీఎస్ఏ ఔట్‌డోర్ స్టేడియంలో జిల్లా అథ్లెటిక్ ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తేవాలని సూచించారు. ఏలూరులో ఈ నెల 27, 29 తేదీల్లో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగునని తెలిపారు. అనంతరం అండర్-14, 16, 18, 20 విభాగాల్లో విజేతలకు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మెడల్స్ అందజేశారు. పీఈటీ లక్ష్మయ్య, మల్లేష్, రామచంద్రయ్య, మల్లి, రాజేష్, డీఎస్ఏ కోచ్ కాశీరావు పాల్గొన్నారు.

హోంగార్డు నియామక పత్రం అందజేత

కర్నూలు క్రైం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మృతి చెందిన ఓ హోంగార్డు కుటుంబానికి హోం శాఖ అండగా నిలిచింది. దాసరి మునిస్వామి అనే హోంగార్డు ఈ ఏడాది మార్చి 25న అనారోగ్యంతో మృతి చెందాడు. కారుణ్య నియామకం కింద ఆయన కుమారుడు దాసరి పెద్ద స్వామికి హోంగార్డు ఉద్యోగం ఇస్తూ ఎస్పీ విక్రాంత్‌పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా హోంగార్డు నియామక పత్రాన్ని హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్ శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ భాస్కర్‌రావు, హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, ఆర్ఐ జావీద్‌లు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో గంధం సమర్పణ

● అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు



ఎల్లార్తిలో గంధం తీసుకొస్తున్న సయ్యద్ నూర్ బాబాఖాద్రి

హొళగుంద, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఎల్లార్తి షేక్షావలి, షాషావలి సాహెబ్ ఉరుసులో భాగంగా గురువారం అర్ధరాత్రి భక్తిశ్రద్ధలతో గంధం సమర్పించారు. దర్గా మాజీ ధర్మకర్త రావూఫ్ ఇంటి నుంచి షేక్షావలి, షాషావలి సాహెబ్ వంశస్థులు రాయచూర్‌కు చెందిన సయ్యద్ నూర్ బాబా ఖాద్రి గంధాన్ని తలపై పెట్టుకొని మేళతాళాల మధ్య దివిటీల వెలుగులో దర్గాకు చేరుకున్నారు. గంధాన్ని స్వామి వారికి సమర్పించారు. ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకకు తరలివచ్చిన భక్తులతో దర్గా ఆవరణం, పరిసరాలు, కిక్కిరిసిపోయాయి. వివిధ ప్రాంతాల భక్తులు స్వామివారికి చాదర్, చక్కెర, లడ్డు, టెంకాయలను సమర్పించారు. కొంతమంది భక్తులు దర్గా ఆవరణలో కందూరి చేశారు. టీడీపీ నాయకుడు ఈడిగ గోవింద్ గౌడ్, రాజేంద్ర గౌడ్ ఆధ్వర్యంలో దర్గాకు వచ్చే భక్తులకు అన్నదారం చేశారు. ఆలూరు సీఐ రవి శంకర్ రెడ్డి, ఆధ్వర్యంలో ఎస్సై దిలీప్‌కుమార్ బందోబస్తు ఏర్పాటు చేశారు. వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ సోహెల్, ఎల్లార్తి ఈవో షేక్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

గ్రీన్ టాక్స్ తగ్గింపు సంతోషదాయకం

ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ, సెప్టెంబర్ 19 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వ మాట ఇచ్చిన ప్రకారం వాహనదారులకు గ్రీన్ టాక్స్ తగ్గించడం చాలా సంతోషదాయకమని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. శుక్రవారం అసెంబ్లీ సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ప్రజలందరికి ముఖ్యంగా లారీ ఓనర్‌లకు ఇది ఎంతో ప్రయోజనమన్నారు. గత ప్రభుత్వంలో 200 ఉండే గ్రీన్ టాక్స్‌ను రూ.20 వేలు పెంచడమే కాకుండా వాహనాలు సీజ్ చేయడం, ఫిట్‌నెస్ సర్టిఫికెట్ లేదంటూ వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేసేవారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పన్నులు తగ్గించడం ఊరటనిచ్చిందన్నారు. అలాగే మ్యాక్సీ క్యాబ్‌లు, ఆటోలు, బైక్‌లు, ట్రాక్టర్లపై కూడా వైసీపీ ప్రభుత్వం విధించిన పన్నుల పెంపును తమ ప్రభుత్వం తగ్గించారన్నారు. పన్నుల రూపంలో వసూలు చేసిన నిధులను ప్రజల భద్రతకు ఉపయోగించాలని ఆమె కోరారు.


ట్రావెల్స్ బస్సుకు భారీ జరిమానా

● రోడ్డు ట్యాక్స్ కట్టలేదని రూ.4.43 ఫైన్

డోన్ రూరల్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): డోన్ ఆర్టీవో కార్యాలయం పరిధిలో రోడ్డు ట్యాక్స్ కట్టకుండా తిరుగుతున్న ట్రావెల్ బస్సుకు ఆర్టీవో అధికారులు భారీ జరిమానా విధించారు. శుక్రవారం డోన్-అమకతాడు హైవే టోల్ ప్లాజా వద్ద తనిఖీ చేస్తుండగా.. తమిళనాడు-సేలం నుంచి హైదరాబాదు వెళ్తున్న ట్రావెల్ బస్సును ఆర్టీవో క్రాంతి కుమార్ తనిఖీలు నిర్వహించారు. రోడ్ ట్యాక్స్ కట్టలేదని గుర్తించి రూ.4.43 లక్షలు జరిమానా విధించినట్లు ఆర్టీవో క్రాంతి కుమార్ తెలిపారు.

ఏడీఏ ఆంజనేయులు కన్నుమూత

● సంతాపం తెలిపిన వ్యవసాయ శాఖ అధికారులు


ఆంజనేయులు (ఫైల్)

నంద్యాల ఎడ్యుకేషన్/ కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి కర్నూలు జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు నాలుగేళ్లు శ్రమించిన వ్యవసాయ శాఖ ఏడీఏ ఆంజనేయులు శుక్రవారం కర్నూలు నగరంలోని కిమ్స్ హాస్పిటల్‌లో మృతి చెందారు. అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం బ్రెయిన్ డెడ్‌తో తుదిశ్వాస విడిచారని ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఆయన నంద్యాల వ్యవసాయ శాఖ ఏడీఏగా పని చేస్తున్నారు. ఏడీఏ ఆంజనేయులు మృతి చెందిన విషయంతెలుసుకుని ఉమ్మడి కర్నూలు జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఆయన నివాస గృహానికి చేరుకుని సంతాపం తెలిపారు. బంధువులను ఓదార్చారు.

హత్యాయత్నం కేసులో వ్యక్తి అరెస్టు

జూపాడుబంగ్లా, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో ఓ వ్యక్తిని పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఎస్‌ఐ మల్లికార్జున తెలిపిన వివరాలివీ.. మండలంలోని 80బన్నూరు గ్రామానికి చెందిన సిమోను అనే వ్యక్తిపై అదే గ్రామానికి చెందిన ఎల్లయ్య అనే వ్యక్తి ఈనెల 17న కత్తితో దాడి చేశాడు. దీంతో సిమోను పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం 80బన్నూరు జమ్ములమ్మ దేవాలయం వద్ద ఎల్లయ్యను అరెస్టు చేసి అతడి వద్ద కత్తి స్వాధీనం చేసుకున్నారు. నందికొట్కూరు కోర్టులో హాజరుపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు. న్యాయమూర్తి నిందితుడిని రిమాండుకు ఆదేశించినట్లు ఆయన తెలిపారు.

నిందితుడి అరెస్టు

● గంజాయి మొక్కల స్వాధీనం


గంజాయితో పాటు నిందితుడిని మీడియాకు చూపిస్తున్న పోలీసులు

ఆదోని రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆదోని మండలం కుప్పగల్లుకు చెందిన మర్కట్లు వెంకటేశ్ గంజాయిని సాగు చేస్తూ, దానిని సాధువులకు విక్రయిస్తున్నాడని రూరల్ సీఐ నల్లప్ప తెలిపారు. వెంకటేశ్‌కు మూడున్నర ఎకరాల పొలం ఉంది. ఈ పొలంలో ఈ ఏడాది పత్తి సాగు చేస్తున్నాడు. ఈ పంటలోనే అక్కడక్కడ గంజాయి మొక్కలను కూడ పెంచుతున్నాడు. పోలీసు సిబ్బంది దాడులు నిర్వహించి దాదాపు 4కేజీల గంజాయి మొక్కలతోపాటు నిందితుడిని శుక్రవారం అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ దాడుల్లో పెద్దతుంబళం ఎస్‌ఐ మహేశ్ కుమార్, వ్యవసాయాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

సర్టిఫికెట్లు విద్యార్థులకు తిరిగి ఇవ్వాలి

● ఫీజు బకాయిలు ఉంటే అండర్ టేకింగ్ తీసుకోవాలి
● విద్యా సంస్థలకు ఉప లోకాయుక్త ఆదేశాలు

కర్నూలు లీగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కోర్సులు పూర్తయినా కూడా రీయింబర్స్‌మెంటు పేరుతో విద్యార్థుల సర్టిఫికెట్లను వాపసు చేయకుండా వేధించే విద్యాసంస్థలకు రాష్ట్ర ఉప లోకాయుక్త వార్నింగ్ ఇచ్చింది. రాష్ట్రంలో పలు విద్యాసంస్థలు విద్యార్థుల కోర్సులు పూర్తయినా కూడా ఫీజుల రీయింబర్స్‌మెంటును ప్రభుత్వం మంజూరు చేయడంలో ఆలస్యం కావడంతో పలువురు విద్యార్థులు సర్టిఫికెట్లను కొన్ని విద్యాసంస్థలు తమ వద్దే ఉంచుకుంటున్నాయి. ఈ మేరకు ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం రావడంతో రాష్ట్ర ఉప లోకాయుక్త సుమోటాగా కేసు నమోదు చేసి రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లు, ఉన్నతా విద్యాశాఖ ప్రధాన కార్యదర్శి సాంకేతిక విద్య డైరెక్టర్లుకు నోటీసులు జారీ చేసింది. ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, విశ్వవిద్యాలయాలు తమ కోర్సు పూర్తయ్యాక విద్యార్థులు ఫీజుల బకాయిలు ఉంటే సదురు బకాయిలకు సంబంధించి అండర్ టేకింగ్‌ను గానీ, బాండ్‌ను గానీ తీసుకుని విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను వెంటనే వాపసు చేయాలని సూచించింది. భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలను కాపాడటానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని ఈ ఏడాది డిసెంబరు 8వ తేదీలోగా తమ రిపోర్టును ఉప లోకాయుక్తకు దాఖలు చేయాలని ఉప లోకాయుక్త పి.రజని తమ ఆదేశాలు జారీ చేశారు.

గ్యాస్ లీకేజీతో వ్యాపించిన మంటలు

● ఇద్దరికి గాయాలు
● భయంతో మొదటి అంతస్తు నుంచి దూకిన యువతికి కూడా..


గాయపడ్డ శ్రీనివాసులు

వెల్దుర్తి, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): గ్యాస్ లీకేజీ కావడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ శుక్రవారం వెల్దుర్తిలో జరిగింది. వివరాలివీ.. కె.శ్రీనివాసులు వెల్దుర్తిలో డెయిరీ దుకాణం నిర్వహిస్తున్నారు. పాతబస్టాండ్ సమీపంలో ఉన్న మసీదు వెనుక వీధిలో అద్దెకు నివాసం ఉంటున్నారు. సిలిండర్ వద్ద రెగ్యులేటర్ ఆఫ్ చేసినా గ్యాస్ లీకవుతోందని శ్రీనివాసులు గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి గ్యాస్ డెలివరీ బాయ్‌ను వెంట తీసుకెళ్లారు. సాయంత్రం సమయంలో డెలివరీ బాయ్ రిపేరీ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. ఇదేసమయంలో ఇంట్లో ఉన్న శ్రీనివాసులు కూతురు మౌనిక మొదటి అంతస్తు నుంచి కిందకు దూకేసింది. మంటలు వ్యాపించడంతో శ్రీనివాసులు, డెలివరీబాయ్ మధుకు గాయాలు కాగా కిందకు దూకడంతో మౌనిక గాయపడింది. స్థానికులు ముగ్గురిని వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కర్నూలు సర్వజన వైద్యశాలకు తరలించారు.

అప్పుల బాధతో కౌలు రైతు బలవన్మరణం

మంత్రాలయం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): అప్పుల బాధ తాళేక ఓ కౌలురైతు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని కొత్తరాంపురం గ్రామంలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన వెంకట్రావు(58) సొంతూరు తూర్పు గోదావరి జిల్లా కాకినాడ పట్టణం. ఇరవై ఏళ్ల క్రితం కొత్తరాంపురం గ్రామానికి వలస వచ్చాడు. 20ఎకరాలు కౌలుకు తీసుకుని మిరప, పత్తి, వరి వంటి పంటలు సాగుచేస్తూ జీవనం సాగించేవాడు. ఐదేళ్లుగా పత్తి, మిరప పంటలో తీవ్ర నష్టం వాటిల్లింది. అప్పులు ఎక్కువయ్యాయి. అప్పులు తీర్చే దారిలేక వారంరోజులుగా మదనపడేవాడు. శుక్రవారం పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు హుటాహుటిన 108అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తీసుకెళ్లారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతుడికి భార్య రాజేశ్వరి, కొడుకు సుధాకర్, కుమార్తెలు రాధిక, చిన్ని ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వాస్పత్రిలో ఉంచారు. ఈవిషయమై మాధవరం ఎస్‌ఐ విజయ్ కుమార్‌ను వివరణ కోరగా ఆసుపత్రి నుంచి సమాచారం రావాల్సి ఉందన్నారు. మృతుడి బంధువులు ఫిర్యాదుచేస్తే కేసు నమోదు చేస్తామని ఎస్‌ఐ తెలిపారు.

ఎర్రమట్టి.. కొల్లగొట్టి..



● కోడుమూరు మండలంలో ఇష్టానుసారంగా తవ్వకాలు
● ప్రభుత్వ ఆదాయానికి గండి ● పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు

అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా ఎర్రమట్టి దందా చేస్తున్నారు. ఎక్కడ గుట్ట కనిపిస్తే అక్కడ పాగా వేసేస్తున్నారు. నిత్యం వందల సంఖ్య వాహనాల్లో మట్టిని తరలిస్తూ జేబులు నింపుకుంటున్నారు. మట్టి తవ్వకాలు చేపట్టాలంటే మైనింగ్ అధికారుల అనుమతులు తప్పని సరిగా ఉండాలి. అయితే కోడుమూరు నియోజకవర్గంలో మాత్రం అవేవీ లెక్క చేయకుండా ఇష్టానుసారంగా తవ్వకాలు చేపడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. అయితే మైనింగ్, రెవెన్యూ అధికారులకు మామూళ్లు ముడుతుండడంతోనే ఏమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారే విమర్శలు ఉన్నాయి.

కోడుమూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): కోడుమూరు మండలంలోని గ్రామీణ స్థాయి అధికార పార్టీ నాయకులు కనిపించిన కొండలు, గుట్టలు, చెరువులను కొల్లగొట్టి ఎర్రమట్టిని దోచేస్తున్నారు. మైనింగ్ అధికారుల అనుమతులు లేకుండా ఎర్రమట్టిని అక్రమంగా తరలించి అధికార పార్టీ నాయకులు జేములు నింపుకొంటున్నారు. దీంతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతోంది. కోడుమూరు మండలంలోని బైన్‌దొడ్డి గ్రామానికి సంబంధించిన తిప్పను కొల్లగొట్టి ప్రైవేటు కంపెనీలకు ఎర్రమట్టిని అమ్ముతున్నారు. మండలంలోని గోరంట్ల, క్రిష్టాపురం, పులకుర్తి, వెంకటగిరి గ్రామాలోని ఏర్పాటు చేసిన విద్యుత్తుని తయారు చేసే గాలిమర యంత్రాల రహదారుల కోసం పెద్ద ఎత్తున మట్టి అవసరం. ఆ కంపెనీకి సంబంధించిన కొంత మంది గ్రామీణ ప్రాంతాల్లోని అధికార పార్టీ నాయకులను ఆశ్రయిస్తున్నారు. మాకు అవసరమైన ఎర్రమట్టిని అందిస్తే మట్టి తరలింపుకు ఖర్చులతో పాటు కమీషన్ ఇస్తామని నాయకులకు డబ్బు ఎరవేస్తున్నారు. ఒక టిప్పర్ ఎర్రమట్టికి రూ.5వేలు ఇస్తూ నాయకులకు కమీషన్ కూడా అందిస్తున్నారు. దీని కారణంగా మండలంలో ఎర్రమట్టికి డిమాండ్ ఏర్పడింది. దీంతో గ్రామీణ స్థాయిలోని అధికార పార్టీ నాయకులే మాఫియా అవతారం ఎత్తి ఎర్రమట్టిని కొల్లగొడుతున్నారు. బైన్‌దొడ్డి తిప్ప నుంచి ఎర్రమట్టిని తరలించడాన్ని బైన్‌దొడ్డి ప్రజలు వ్యతిరేకిస్తున్నారు. నాయకులు మట్టిని తరలించి పొలాలకు వెళ్లే రహదారులను నాశనం చేస్తున్నారు. క్రిష్టాపురంలోని ఒక టీడీపీ నాయకుడు కృష్ణగిరి మండల పరిధిలోని ఒక పొలాన్ని కొనుగోలు చేశాడు. పొలాన్ని తవ్వి అందులోని ఎర్రమట్టిని క్రిష్టాపరం గ్రామం చుట్టూ ఉన్న గాలిమర యాంత్రాలకు రహదారులకు తరలిస్తున్నాడు. గోరంట్ల గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఒక కాంట్రాక్టర్‌తో ఒప్పందం కుదుర్చుకొని చిల్లబండ కొండ నుంచి ఎర్రమట్టిని తరలిస్తున్నారు.

అనుమతులు లేవు

బైన్‌దొడ్డి తిప్ప నుంచి ఎర్రమట్టిని తరలించడానికి ఎలాంటి అనుమతులు లేవు. ఇంతకు ముందే ఎర్రమట్టి తరలింపును అడ్డుకున్నాం. మైనింగ్ అధికారుల అనుమతి ఉంటేనే మట్టిని తరలించాలి. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకొంటాం.

● నాగరాజు, తహసీల్దార్, కోడుమూరు.

● ఈ విషయంపై పార్టీ సీనియర్ నాయకుడు డి.విష్ణువర్ధన్‌రెడ్డి ఆయా గ్రామీణ స్థాయి నాయకులను హెచ్చరించారు. అయినప్పటికీ హెచ్చరికలను పట్టించకోకుండా ఎర్రమట్టిని యథేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు.

అక్రమార్కులతో చేతులు కలిపిన అధికారులు

మండలంలో ఎర్రమట్టి తరలిపోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం అనుమానాలకు దారి తీస్తోంది. అక్రమార్కులతో మైనింగ్, రెవెన్యూ అధికారులు చేతులు కలపడంతోనే అధికార పార్టీ నాయకులు రెచ్చిపోయి ఎర్రమట్టిని అమ్ముకొంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆదాయ వనరులను కాపాడాల్సిన అధికారులు చూసిచూడనట్టు వ్యవహరించడం అనుమానాలకు బలం చేకూరుతోంది. ఇప్పటికైన అధికారులు ఎర్రమట్టి కూడా అక్రమ తరలింపును అడ్డుకొని ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాలని ప్రజలు కోరుతున్నారు.


కృష్ణగిరి మండలంలో పొలాన్ని తవ్వేసిన క్రిష్టాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు

సమస్యలు పరిష్కరించే దాకా పోరాటం


విద్యుత్ కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యోగులు

కల్లూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యుత్ శాఖలో దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని కర్నూలు జేఏసీ చైర్మన్ సతీష్‌కుమార్ చెప్పారు. శుక్రవారం ఏపీ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కర్నూలు సర్కిల్ ఆఫీసు ముందు రెండ్రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. విద్యుత్ ఉద్యోగులు, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు పెద్దఎత్తున హాజరయ్యారు. జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 22వ తేదిన జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ కార్యాలయం వరకు చేపట్టనున్న శాంతియుత ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో ప్రభుత్వం అంగీకరించిన అంశాలన్ని అమలు చేయాలని, లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శివకుమార్, బెళగల్ హుసేనీ, కె.పెద్దయ్య, ఎం.నాగశేషులు, భాస్కర్, సురేష్, దామ్లనాయక్, సీఎం ప్రసాద్, నాగమల్లేశ్వరరావు, రామరాజు, కృష్ణయ్య, ఆనంద్ దేవపాల్ తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో దూషించిన వారికి జైలు, జరిమానా


ఎస్సీ ఎస్టీ కేసులో జైలు శిక్ష పడిన ఒకే కుటుంబానికి చెందిన నిందితులు

కర్నూలు లీగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): భార్యాభర్తలను కులం పేరుతో దూషించి దాడి చేసిన కేసులో ఒకే కుటుంబానికి చెందన ఐదుగురికి 9 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ కర్నూలు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టు న్యాయాధికారి పి.వాసు శుక్రవారం తీర్పు చెప్పారు. కర్నూలు వీకర్‌సెక్షన్ కాలనీకి చెందిన ఫిర్యాది సుగాలి గోవిందమ్మ అదే వీధికి చెందిన నిందితులు మురుగునీరు పారద్రోలే విషయంపై 2018 మే 17వ తేదీన ఘర్షణ జరిగింది. ఈ ఘర్షణలో నిందితులు శ్రీనివాసులు, సరోజ, జ్యోతి, రాజు, వెంకటేశ్ ఫిర్యాదిపై దాడి చేసి కులం పేరుతో దూషించారు. దీంతో ఫిర్యాది భర్త అడ్డురాగా, ఆయనపై కూడా దాడి చేశారు. ఈ మేరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్సీ, ఎస్టీ సెల్ డీఎస్పీ వినోద్ కుమార్ నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టులో నిందితులపై నేరం రుజువు కావడంతో వారికి 9 సంవత్సరాల జైలు శిక్ష మొదటి నిందితుడు శ్రీనివాసులుకు రూ.25వేలు జరిమానా, మిగతా నిందితులకు జైలు శిక్షతో పాటు రూ.2వేలు జరిమానా విధిస్తూ న్యాయాధికారి తీర్పు చెప్పారు.

విభాగాల్లో స్కానింగ్ టోకెన్లు ఇవ్వాలి

● కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్
● హెచ్‌వోడీలతో సమీక్ష


మాట్లాడుతున్న సూపరింటెండెంట్

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): అల్ట్రాసౌండ్ స్కానింగ్‌కు సంబంధించిన టోకెన్లను సంబందించిన విభాగాల్లోనే రోగులకు అందజేస్తామని స్కానింగ్ టోకెన్ ఇవ్వాలంటే తప్పనిసరిగా ప్రొఫెసర్ సంతకం ఉండాలని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు హెచ్‌వోడీలను ఆదేశించారు. రోగులకు స్కానింగ్‌పరీక్షలు అవసరమైతేనే రాయాలని హెచ్‌వోడీలను ఆదేశించారు. కర్నూలు మెడికల్ కాలేజీ కాన్ఫరెన్స్ హాలులో ప్రిన్సిపల్ డా.కే.చిట్టినరసమ్మ, సీఎస్ఆర్ఎంవో డా.వెంకటరమణతో కలిసి ఆయన వివిధ హెచ్‌వోడీలతో సమీక్ష నిర్వహించారు. హౌస్ సర్జన్లు రోగ నిర్ధారణ పరీక్షలు రాయవద్దని సీనియర్ పీజీ విద్యార్థి మాత్రమే పరీక్షలు రాయాలని ఆదేశించారు. క్యాజువాలీటీలో రోగులను త్వరగా సంబంధిత వార్డులకు షిఫ్ట్ చేయాలని, వారం రోజులు గడువు ఇచ్చి పరిశీలిస్తాననీ, రోగుల పరిస్థితి అలాగే ఉంటే దీని నిర్వహణను ఎమర్జెన్సీ విభాగానికి అప్పగిస్తామన్నారు. చిన్న పిల్లల విభాగంలో సీజనల్ వ్యాధుల వల్ల రోగుల సంఖ్య పెరిగిందని, దీనికి తగ్గట్లుగా ఆక్సిజన్ సరఫరా పెంచాలని వైద్యులు సూపరింటెండెంట్ దృష్టికి తెచ్చారు. కొత్త కలెక్టర్‌కు వైద్య ఆరోగ్య శాఖపై పట్టు ఉందని, కావున వైద్యులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూపరింటెండెంట్ సూచించారు. ప్లాస్టిక్, సర్జరీ ఎస్ఐసీయూ సర్జరీ యూనిట్‌లో అదనపు పడకలు పెంచాలని సూపరింటెండెంట్‌ను కోరారు. హాస్పిటల్‌లో కొత్తగా తిరుపతికి చెందిన శానిటేషన్‌కు పద్మావతి పెర్టిలిటీ, సెక్యూరిటీ ఏజెన్సీకి ఈగల్ హంటల్ ఏజెన్సీలకు ప్రభుత్వం కొత్తగా కాంట్రాక్టు ఇచ్చిందన్నారు. సమీక్షలో అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సీఎస్ఆర్ఎంవో డా.పద్మజ, వివిధ విభాగాల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. బాలుడి మృతి

ఆస్పరి, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. కౌతాళం మండలం బదినేహాల్ గ్రామానికి చెందిన డ్రైవర్ రుకలి మారుతి, తిమ్మప్ప ఆస్పరిలో టమోటా కొనుగోలు చేసుకుని పల్లెల్లో అమ్మేవారు. శుక్రవారం ఆదోని నుంచి ఆస్పరికి వస్తున్న ఆటో స్టీరింగ్ విరగి బోల్తా పడింది. ఆ ఆటోలు ప్రయాణిస్తున్న బదినేహాల్‌కు చెందిన రమేశ్, జయమ్మ దంపతులు కుమారుడు మల్లికార్జున అలియాస్ పులిమున్నా(15) తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పరి పీహెచ్‌సీకి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. బాలుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదోనికి తరలించారు. సీఐ గంగాధర్ ఘటనా స్థలానికి చేరుకుని కేసు దర్యాప్తు చేపట్టారు.

కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటాం

● డీఈవో శామ్యూల్‌పాల్


నవోదయ కోచింగ్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న డీఈవో శామ్యూల్‌పాల్

ఎమ్మిగనూరు టౌన్/ గోనెగండ్ల, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): అనుమతుల్లేకుండా నిర్వహిస్తున్న నవోదయ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకుంటామని డీఈవో శామ్యూల్‌పాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని గీతానగర్, వీవర్స్ కాలనీ, గుడికల్ రోడ్డు, ఎల్ఐసీ ఆఫీస్ దగ్గర, లక్ష్మీపేట, ఆదోని రోడ్డులో గల కోచింగ్ సెంటర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కొన్నేళ్లుగా వీరు కోచింగ్ సెంటర్లను నిర్వహిస్తున్నారన్నారు. ఇక్కడ చదువుతున్న పిల్లల పేర్లు ప్రైవేట్ స్కూళ్లలో, కొంతమంది పేర్లు గవర్నమెంట్ పాఠశాలలో ఉన్నాయన్నారు. ప్రైవేట్, గవర్నమెంట్ పాఠశాలలపై కూడా కచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మోడల్ స్కూల్ సిబ్బందిపై డీఈవో ఆగ్రహం

గోనెగండ్ల, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): మోడల్ స్కూల్ పరిసరాలను అపరిశుభ్రంగా ఉంచిన సిబ్బందిపై డీఈవో ఆగ్రహం వ్యక్తంచేశారు. శుక్రవారం ఉదయం జిల్లా మోడల్ స్కూల్ కన్వీనర్ ఈరన్నరెడ్డి, మధ్యాహ్నం డీఈవో వేర్వేరుగా పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈరన్నరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలోని గదుల్లో పాములు, తేళ్లు తిరుగుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. పాముకాటుకు గురైన స్వీపర్ కృష్ణవేణమ్మతో డీఈవో మాట్లాడారు. తనకు పాము కరిచిందని వైద్యం చేయించుకున్నానని, ప్రస్తుతం ఆరోగ్యం బాగుందని ఆమె డీఈవోకు తెలిపారు.

పెద్దకొట్టాలలో ఇరువర్గాల ఘర్షణ

● ఇంటికి నిప్పు పెట్టిన ఓ వర్గం


పెద్ద కొట్టాలలో పూర్తిగా కాలిపోయిన చిన్నబాబు ఇల్లు

నంద్యాల టౌన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకొట్టాల గ్రామంలో ఇరువర్గాల మధ్య గురువారం అర్ధరాత్రి ఘర్షణ జరిగింది. తాలుకా పోలీసులు తెలిపిన వివరాలివీ.. పెద్ద కొట్టాలలో అదే గ్రామానికి చెందిన పుల్లయ్య, చిన్నబాబు మధ్య రెండు నెలల క్రితం ఘర్షణ జరిగింది. గ్రామంలోని పెద్ద మనషుల సమక్షంలో పంచాయితీ చేశారు. చిన్నబాబు కొన్నిరోజుల పాటు ఊర్లో ఉండవద్దని తీర్మానించారు. ఫంక్షన్ ఉందని చెప్పి చిన్నబాబు గురువారం గ్రామానికి వచ్చాడు. అయితే విషయం తెలుసుకున్న పుల్లయ్య గురువారం రాత్రి చిన్నబాబు ఇంటి మీదకు వెళ్లి గొడవ పెట్టుకుని అతడి ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. ఘర్షణలో గాయపడ్డ ఇరువర్గాల వారిని నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇరువర్గాల వారు తాలుకా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారిస్తున్నామని సీఐ ఈశ్వరయ్య తెలిపారు.

సెక్యూరిటీ ఏజెన్సీ వివాదానికి తెర

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెక్యూరిటీ ఏజెన్సీ నిర్వహణ వివాదానికి తెరపడింది. రెండు నెలల నుంచి నెలకొన్న సెక్యూరిటీ విధులు ఎవరూ చేపడుతారో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.కే.వెంకటేశ్వర్లుకు ఈగల్ హంటల్ సొల్యూషన్స్ కంపెనీ ప్రతినిధులు శుక్రవారం సాయంత్రం చర్చించి క్లారిటీ ఇచ్చారు. అనంతరం సెక్యూరిటీ ఆఫీసులో రాత్రి ఈగల్ హంటల్ కంపెనీ ఏపీ ఆపరేషన్ మేనేజర్ శంకర్, స్టేట్‌కోఆర్డినేటర్ సాయినివాస్ విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో సెక్యూరిటీ విధులను తామే నిర్వహిస్తామని తాము ఎవరికి సబ్ కాంట్రాక్టు ఇవ్వలేదని, వదంతులను ఎవరూ నమ్మవద్దని వివరించారు.

మధ్యంతర భృతి ప్రకటించాలి

కర్నూలు ఎడ్యుకేషన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపా ధ్యాయ పెన్షనర్లకు దసరా కానుకగా ప్రభుత్వం 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస రాజు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాల యంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే 12వ పీఆర్‌సీ ప్రకటిస్తామని, ఐఆర్ ఇస్తామని, ఉద్యోగుల బకాయిలు, అధికారంలోకి వచ్చిన వెంటనే చెల్లి స్తామన్నారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు దా టి నప్పటికీ ఉద్యోగుల ప్రయోజనాల గురించి ఆలోచిం చలేదన్నారు. ఈదసరాకు 12వ వేతన సవరణ కమిష న్‌ను నియమించి నివేదికలు వచ్చేలోపు 30 శాతం తగ్గకుండా మధ్యంతర భృతిని ప్రకటించి వెంటనే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరా రు. ఎయిడెడ్ ఉపాధ్యాయులందరికీ హెల్త్ కా ర్డులు మంజూరు చేయాలని, పెన్షనర్లకు అడిషినల్ క్వాంట మ్ పెన్షన్ గత ప్రభుత్వం దుర్మార్గంగా తగ్గించిందని, తిరిగి 7 నుంచి 10 శాతం వరకు, 12 నుంచి 15 శాతం వరకు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కర్నూలు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కృష్ణ, నాగరాజు, వైస్ ప్రెసిడెంటు జయ చంద్రుడు, కిరణ్ బాబు, వరప్రసాద్, నరసింహ, గంగాధర్, సురేష్‌గౌడు, మల్లికార్జున, అరుణ్ కుమార్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాసరాజు

వర్సిటీల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): వైద్య, విద్యా రంగాల ప్రైవేటీకరణ తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐ ఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ డిమాండ్ చేశారు. శుక్ర వారం రాయలసీమ యూని వర్సిటీలోని అంబేడ్కర్ విగ్రహా నికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత విద్యను దూరం చేస్తోందన్నారు. విచ్చలవిడిగా ప్రైవేట్ వర్సిటీలకు అను మతులు ఇస్తోందన్నారు. వర్సిటీల్లో ఖాళీగా ఉన్న టీచింగ్ పో స్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆలీ, ప్రశాంత్, రమేష్‌ధర్మతేజ, ప్రసాద్ పాల్గొన్నారు.

ఎల్‌ఆర్‌ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం తీసుకువచ్చిన ఎల్‌ఆర్‌ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర పాలక పట్టణ ప్రణాళిక అధికారి ప్రదీప్‌కుమార్ అన్నారు. శుక్ర వారం నగ ర పాలక అధ్వర్యంలో నగరంలోనిఉల్చాల రోడ్డు వై.జంక్షన్, గుత్తిపెట్రోలు బంకు, నంద్యాల చెక్‌పోస్టు సమీపంలో ఎల్‌ఆర్‌ఎస్ పథ కంపై మేళా ఏర్పాటు చేశారు. మేళాకు వచ్చిన దరఖాస్తులపై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌కుమార్ మాట్లాడుతూ అప్రూ వల్ లేకుం డా భవనాలు నిర్మించకూడదన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ తీసు కుంటే చట్టబద్ధమైన భవన నిర్మాణ అనుమతుల, విద్యుత్, నీటి సర ఫరా, డ్రైనేజీ, సీవరేజ్ కనెక్షన్లు వంటి మౌలిక వసతులు వస్తాయ న్నారు. భవన అనుమతులకు బ్యాంక్ రుణాలు, రెగ్యులరైజ్ చేసిన ప్లాట్లపై మార్టిగేజ్ రుణాలు లభిస్తాయన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కర్నూలు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మత్తుప దార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు శివశంకర్, నాగేంద్ర సూచించారు. కర్నూలు మండలం మిలిటరి కాలనీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్ర వారం ఓ ప్రైవేట్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో మత్తుపదార్థాల నివా రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి పాల్గొని మాట్లాడారు.

ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

కర్నూలు న్యూసిటీ/ఎడ్యుకేషన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి):రాష్ట్రంలో విద్య, వైద్యరంగాల ప్రైవేటీకరణను ఉపసం హరించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షాబీర్ బాషా డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భా గంగా శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎన్నికలలో విద్యార్థులకు, విద్యారంగానికి ఇచ్చిన హా మీల అమలు కోసం ప్రస్తుతం అసెంబ్లీలో చర్చించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండిం గ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో నగర అధ్యక్ష,కార్యదర్శులు అభి, అశోక్, వరుణ్, రామ్, మహేంద్రా, రఘు, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాషతోనే జాతీయ స్థాయి అవకాశాలు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): విద్యా ర్థులు హిందీ భాషపై పట్టు సాధిస్తే జాతీయ స్థాయిలో అవ కాశాలు అధికంగా ఉంటాయని రిజిస్ట్రార్ జీ. శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని సిల్వర్ జూబ్లీ డిగ్రీ కళాశాలలో జాతీయ హిందీ భాషా దినోత్సవం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ భాషను ఆధారంగా చేసుకుని మన ల్ని ప్రాంతాలుగా విభజించారని, ప్రపంచంలో ఎన్ని భాషాలున్నా మాతృ భాషల ప్రాముఖ్యత ప్రత్యేకమన్నారు.

12 ఏళ్ల కూతురికి కిడ్నీదానం చేసిన తల్లి

కర్నూలు హాస్పిటల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తన 12 ఏళ్ల కూతురికి కిడ్నీ దానం చేసింది ఒక తల్లి. ఆ వివరాలు ఇవీ... 2024 అక్టోబరులో సహస్ర అనే బాలికకు కాళ్ల వాపులు, ముఖం వాపు, ఆకలి లేకపోవడం లాంటి సమస్యలతో కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌కు వచ్చింది. మొదట నంద్యాలలో చూపిస్తే వైద్యులు మెరుగైన చికిత్స కోసం కర్నూలు కిమ్స్ హాస్పిటల్‌కు పంపారు. సాధారణంగా కిడ్నీ మార్పిడి శస్త్ర చికిత్సలు చేయాలంటే సమీప బంధువులు దానం చేయాలి. అందులోని బ్లడ్ గ్రూపు ఒకటే అయి ఉండాలి. రాష్ట్రంలో తొలిసారిగా 12 ఏళ్ల బాలికకు దాత, గ్రహీతల రక్తం గ్రూపు ఒకటే కాకపోయినా కిమ్స్ హాస్పిటల్ వైద్యులు విజయవంతంగా కిడ్నీ మార్పిడి చేసి చరిత్ర సృష్టించారు.

పాఠ్యాంశాలను శ్రద్ధగా వినాలి

ఓర్వకల్లు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి విద్యార్థీ పాఠ్యాంశాల ను శ్రద్ధగా వినాలని ప్రముఖ సైకా లజిస్టు డాకర్ రాధాకృష్ణారావు అన్నారు. శుక్రవారం మండలంలోని నన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు నిర్మల వసంత కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పరీక్షలకు విద్యార్థులు ఎలా సన్నద్ధం కావాలో వివరించారు. అనంతరం రాధాకృష్ణారా వును ఉపాధ్యాయులు సన్మానించారు.

బాధ్యతల స్వీకరణ

కర్నూలు రాజ్‌విహార్ సర్కిల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్‌గా పీబీవీ సుబ్బ య్య బాధ్యతలు స్వీకరిం చారు. శుక్రవారం గొల్లపూడిలోని బీసీ సంక్షేమ భవనంలో కార్పొరేషన్ చైర్మన్ పేరేరి ఈశ్వర్ చేతుల మీదుగా నియమాక ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం పీబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ కుమ్మరి, శాలివాహనుల అభివృద్ధి, సంక్షేమానికి అందరి సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చింతా సురేష్, తోళ్ల మంజునాథ్, మురళి నాయుడు పాల్గొన్నారు.


బాధ్యతలు స్వీకరించిన పీబీవీ సుబ్బయ్య

ధర్నాను విజయవంతం చేయండి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): లేబర్ కోడ్లను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 22న తలపెట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఏఐటీ యూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ లేబర్ కోడ్స్ రద్దు అయ్యేంతవరకు పోరాటాన్ని కొనసాగించాలన్నారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు పీఎస్.రాధాక్రిష్ణ, ఎం.విజయ్, నరసింహులు, టి.రామాంజ నేయులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం.. ఆరోగ్యంగా జీవిద్దాం

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): పర్యావరణ కాలుష్యం నుంచి రక్షించుకోవడానికి మొక్కలు నాటి ఆరోగ్యంగా జీవిద్దామని పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇరిగినేని పుల్లారెడ్డి అన్నారు. శుక్రవారం సీతారామ్ నగర్ సమీపంలో సంఘం అధ్వర్యంలో మహిళలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విజయ్, విశ్వనాథ్ చౌదరి, యూనుస్, రమణగౌడు, మహిళలు స్వర్ణ, తులసి, పద్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి ఉత్సవాలు ప్రారంభం

కోడుమూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): పట్టణం వల్లెలాంబదేవి (సరస్వతిదేవి) దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ కమిటీ చైర్మన్ రఘునాథ్‌రెడ్డి అన్నారు. స్థానిక దేవాలయంలో ఆయన శుక్రవారం ఆహ్వాన కరపత్రికలను విడు దల చేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ 11 రోజుల పాటు వివిధ రూపాల్లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారని అన్నారు. దర్శనం అనంతరం ప్రతి రోజు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో భక్తులు రమేష్ నాయుడు, మాధవస్వామి, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

పనితీరు మార్చుకోకుంటే చర్యలు

సి. బెళగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): సచివాలయ సిబ్బంది పనితీరు మార్చుకోకుంటే చర్యలు తప్పవని మండల ప్రత్యేక అధికారి రమణ సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. 12 గంటలు అయినా సచివాల యానికి రాకుండా ఫీల్డులో ఉన్నా మని కుంటిసాకులు చెప్పడం మానుకోవాల న్నారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

జన సురక్ష పథకాలపై అవగాహన పెరగాలి

కోడుమూరు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): జన సురక్ష పథకాలపై ప్రజలలో అవగాహన పెరగాలని ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని గోరంట్ల గ్రామంలో శుక్రవారం సాయంత్రం ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి, ప్రధానమంత్రి జీవన్ భీమా యోజన ప్రయోజనాలపై వివరించారు. ఇటీవల ప్రభుత్వం లబ్దిదారుల బ్యాంకు ఖాతాలకు సొమ్ము బదిలీ చేస్తున్నందున ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతి ఖాతాదారుడు ఈకేవైసీ చేయించుకోవాలని కోరారు.

అలాగే రైతులు పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేసుకోవడం ద్వారా వడ్డీ రాయితీ పొందవచ్చని తెలిపారు. మొండి బకాయిలకు సంబంధించి వన్‌టైం సెటిల్‌మెంట్ అవకాశాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. నీటి వనరులు ఉండి విద్యావంతులైన రైతులకు పీఎంఈజీపై కింద సబ్సిడీ లోన్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు సుధాకర్, సత్య నారాయణ పెద్దలు తిరుమలనాయుడు, సద్దల శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎక్కడా చెత్తకుప్పలు ఉండకూడదు

ఓర్వకల్లు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): చెత్త కుప్పలు గ్రామంలో ఎక్కడా కనిపించ కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇన్ చార్జి ఎంపీడీవో రమణయ్య సూచించారు. శుక్ర వారం మండలంలోని గుట్టపాడు గ్రామంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగం గా గ్రామం లో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ మోహన్ రెడ్డి, పంచా యతీ కార్యదర్శి పాల్గొన్నారు.

వాటర్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలకు ఆదేశం

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగర పాలక పరిధిలోని 50వ వార్డు మున్సిపల్ వాటర్ ఇన్‌స్పెక్టర్‌పై చర్యలు తీసు కోవాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికా రులను ఆదేశించారు.శుక్రవారం ఆయన ఎన్‌ఆర్ పేటలోని దుర్గాఘాట్ పరిశీలనకు వెళ్లిన సమ యంలో ఎన్‌ఆర్‌పేట, కొత్తపేటలలో నీటి సరఫరా సరిగా లేదని గుర్తించి కమిషనర్ దృష్టికి తీసు కువచ్చారు. వెంటనే కమిషనర్ స్పందించి నీటిని పరీక్షల నిమిత్తం పంపించి నివేదికలకు సమర్పిం చాలని ఎంఈ, డీఈఈలను ఆదేశించారు.

ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవసరం


మాట్లాడుతున్న లీలావతి

సి.బెళగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికీ క్రమశిక్షణ అవసరమని సాంఘిక సంక్షేమ అధి కారి లీలావతి అన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పాఠాలను శ్రద్ధగా విని అర్థం కాని పాఠాలను అడిగి తెలుసుకోవాల న్నారు. క్రీడల్లో కూడా నైపుణ్యం చూపాలన్నారు. 10 వత రగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం హాస్టల్ అవరణంలో మునగ, జామ, నేరేడు మొక్కలను నాటారు.

'ఎస్ఎఫ్ఐ నేతలపై కేసులు అన్యాయం'

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి):ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాలను ప్రైవేటీక రణ చేయరాదని వ్యతిరేకించిన ఎస్ఎఫ్ఐ నాయకు లపై లాఠీచార్జీ చేసి కేసులు బనాయించడం అన్యాయ మని సీఐటీయూ నగర కార్యదర్శి ఆర్.నరసింహులు అన్నారు. శుక్రవారం కేకే భవన్‌లో నగర అధ్యక్షుడు వై.నగేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

డీసీఎంఎస్ బలోపేతానికి సహకరించండి

కర్నూలు అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలో డీసీఎంఎస్ బలోపేతానికి అవసరమైన సహకారం అందించాలని డీసీఎంఎస్ చైర్మన్ వై.నాగేశ్వరరావు యాదవ్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరికి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కలెక్టర్ చాంబరులో చైర్మన్ కలెక్టర్‌కు బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు.

నేటి నుంచి లేపాక్షి ఎంపోరియంలో ప్రత్యేక తగ్గింపు విక్రయాలు


మాట్లాడుతున్న లేపాక్షి హస్తకళల ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విశ్వం ఆదేశాల మేరకు శనివారం నుంచి అక్టోబరు 1 వరకు ప్రత్యేక తగ్గింపు ధరలతో హస్తకళా ఉత్పత్తులు, చేనేత వస్త్రాలు విక్రయి స్తున్నట్లు నగరంలోని లేపాక్షి హస్తకళల ఎంపోరియం మేనేజర్ బి. తిమ్మయ్య తెలిపారు. శుక్రవారం సాయంత్రం నగరంలోని పెద్ద పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న లేపాక్షి ఎంపోరియంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో మేనేజర్ బి. తిమ్మయ్య మాట్లాడారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి

ఓర్వకల్లు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బలవంతపు భూసేకరణకు వ్యతిరేకంగా ఈ నెల 24న నిర్వహించనున్న 'చలో విజయవాడ' కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ పిలు పునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఉ య్యా లవాడ గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల ఆమోదం లేకుండా, గ్రామసభలు నిర్వహించ కుండా రైతుల భూములను సేకరిస్తున్నారన్నా రు. అతి తక్కువ నష్టపరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతుల బలవంతపు భూసే కరణ ఆపాలన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం ఇవ్వాలన్నారు.

పరిశుభ్రత అందరి బాధ్యత

కోడుమూరు రూరల్, సెప్టెంబరు 19, (ఆంధ్రజ్యోతి): పరిశుభ్రత అందరి బాధ్యత అని మండల ప్రత్యేకాధికారి వెంకటరాముడు అన్నా రు. శుక్రవారం వర్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యక్తిగత, కుటుంబ, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

నేడు మొక్కల పంపిణీ

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తీర్చిదిద్ద డమే లక్ష్యంగా శనివారం నగరంలో ఆరు వేల మొక్కలను పంపిణీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు కమిషనర్ పి.విశ్వనాథ్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నగర పాలక కార్యాలయంతో పాటు, 16 శానిటేషన్ డివజన్లలో పచ్చ సుంకేసుల, పెల్టోఫోరం, గుల్మోహర్, ఎర్ర సుంకేసుల, కొండతం గేడు, గంగారని, సీతాఫలం, తపస్సి, కానుగ, జామ, వేప వంటి తొమ్మిది రకాల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 19 (ఆంధ్ర జ్యోతి): కలెక్టర్ అధ్యక్షుడిగా వ్యవ హరించే తెలుగు కళా స్రవంతి సంస్థ ఆధ్వర్యం లో జిల్లాకు చెందిన సంగీత వాయిద్యకారులను గుర్తించి, ప్రోత్సాహ కరంగా సత్కారాలు చేసు న్నామని, అర్హతగల కళాకారుల నుంచి దరఖా స్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. వాయిద్య సంగీత రంగంలో కళాకారులు చేసిన సేవలు, ప్రతిభ, కృషిని గుర్తించి గౌరవిం చుకోవడం ద్వారా మన సంగీత సంప్రదాయాన్ని పెంపొందించుకోవడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని ఆమె పేర్కొన్నారు.

నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన

సి.బెళగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శులు అసలు పనిచేయడం లేదని పంచాయతీ కార్యదర్శులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌పై మండలంలోని 18 గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్యదర్శులు శుక్ర వారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. తమ మనోభావాలను దెబ్బతినేలా మాట్లాడటం సబబు కాద న్నారు. వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశా రు. సూపరింటెండెం ట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ, అభిషేక్, మహిళా వింగ్ శ్యామల, సునీల్‌రాణి, వెంకటేశ్వర్లు, రాజేష్, మద్దిలేటి, ఉస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

22 నుంచి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

గూడూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): దసరా పండుగను పురస్కరించుకుని కే.నాగులాపురం సుంకులా పరమేశ్వరి అమ్మవారి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ఈనెల 22 నుంచి ప్రారంభం అవుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి రాధాకృష్ణ తెలిపారు. భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

మంత్రి లోకేశ్‌ను కలిసిన బీటీ నాయుడు

కర్నూలు అర్బన్, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): శాసన మండలి ప్రివి లేజ్ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్సీ బీటీ నాయుడు బాధ్య తలు స్వీకరించారు. శుక్రవారం మంత్రి నారా లోకేశ్‌ను కలిసి శాలువతో సత్క రించారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు మాట్లాడుతూ ప్రివిలేజ్ కమిటి చైర్మన్‌గా తనకు లభించిన ఈ గౌరవం పట్ల కృతజ్ఞతాభివందనాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.


మంత్రి నారా లోకేశ్‌ను కలిసిన ఎమ్మెల్సీ బీటీ నాయుడు

ఘనంగా బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

కర్నూలు కల్చరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని బైరెడ్డి స్వగృహంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పి.నారాయణరెడ్డి, నాగేశ్వరరావు, రమేష్ (టెలికాం), జగదీశ్వర గౌడ్, శివచంద్రుడు, కృష్ణ యాదవ్, వినయ్, సలామ్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న బైరెడ్డి అభిమానులు

బిందు సేద్యంపై దృష్టి పెట్టండి

సి.బెళగల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బిందు సేద్యంపై దృష్టి పెట్టాలని కర్నూల్ బిందు సేద్యం అధికారి ఫిరోజ్‌ఖాన్ సూచించారు. శుక్రవారం ఇనగండ్ల, బ్రాహ్మణ దొడ్డి, మారందొడ్డి, సి.బెళగల్ గ్రామాలలో పండ్లతోటలను పరిశీలించారు. ఈ సందర్భం గా బిందు సేద్యం అధికారి ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ రైతులు పండ్లతోటలను పెం చుతూ అంతర్గత పంటలను కూడా సాగు చేసుకో వచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో ఏవో మల్లేష్‌కుమార్, ఎంపీ ఈవోలు సుప్రియ, వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.


బొప్పాయి తోటను పరిశీలిస్తున్న ఉద్యానవన శాఖ అధికారులు

దుర్గామాత నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

కర్నూలు న్యూసిటీ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): నగరంలో అక్టోబరు 2న జరగనున్న దుర్గామాత విగ్రహం నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు చేయాలని నగర పాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన సంక ల్‌బాగ్ వద్ద ఉన్న దుర్గాఘాట్‌ను పరిశీలించారు. అక్కడ వెంటనే పెయింటింగ్ పనులు పూర్తి చేయాలని, ఘాట్ పరిసరాల్లో పారిశుధ్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. ఘాట్ వైపు వచ్చే రహదారులపై ఉన్న విద్యుత్ దీపాలకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కే.విశ్వేశ్వరరెడ్డి, శానిటేషన్ సూపర్‌వైజర్ నాగరాజు, డీఈఈ గంగాధర్, ఏఈ వైష్ణవి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.


దుర్గాఘాట్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ విశ్వనాథ్

వంతెన సమస్యకు పరిష్కారం

ఆదోని, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఆదోని పట్టణంలోని రాయనగర్ కాలనీ ప్రజలు ఎప్పటి నుంచో ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యకు టీడీపీ సీనియర్ నాయకురాలు గుడిసె కృష్ణమ్మ పరిష్కారం చూపించారు. బహిర్భూమికి వెళ్లే దారిలో వంతెన లేకపోవడం వల్ల పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగస్తులు, వృద్ధులు ప్రతిరోజూ కష్టాలు పడాల్సి వచ్చేది. వర్షాకాలంలో అయితే ఈ సమస్య మరింత ఎక్కువ ఉండేదన్నారు. కాలనీవాసులు సమస్యను స్వయంగా తెలుసుకున్న గుడిసె కృష్ణమ్మ తన సొంత డబ్బులతో మురుగు కాలువపై ప్రత్యేక బ్రిడ్జి ఏర్పాటు చేయించారు. కాలనీవాసులంతా కలిసి కృష్ణమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ రాయనగర్ కాలనీలో చాలా ఏళ్లుగా రాకపోకలకు ఇబ్బందులు పడేవారన్నారు. కానీ ఇపుడు ఈ వంతెన వల్ల సమస్య శాశ్వతంగా తీరిపోయిందన్నారు. వర్షం వచ్చినా మా పిల్లలు స్కూల్‌కు సురక్షితంగా వెళ్లగలరని, ఇది మా కాలనీకి గొప్ప బహుమానం అని విద్యార్థుల తల్లిదండ్రులు కృష్ణమ్మను అభినందించారు. టీడీపీ నేతలు ఆమోస్, రాణి, సంయుక్త, మాజీ ఎంపీపీ మురళి, కల్లుబావి మల్లి, బైచిగేరి ఓంకార్, మండిగిరి బాబురావు, సాదిక్‌వలి, దేవేంద్ర పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నడుం బిగిద్దాం

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి నడుం బిగించా లని ఆదోనిట గ్రీనరీ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ క్లబ్ అధ్యక్షురాలు న్యాయవాది లలిత జితేందర్ పేర్కొన్నారు. శనివారం ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు డాక్టర్ వినీత డాక్టర్ కౌశిక్, లక్ష్మీ, దేవమ్మ, బసవరాజు, ఎన్ఎస్ఎస్ డివిజన్ అధికారి జోనాథన్ వీక్లిప్, వెంకట్రామిరెడ్డి, సంతోషి పాల్గొన్నారు.

భూ సిఫారసులను అమలు చేయాలి

పత్తికొండ టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కోనేరు రంగారావు భూ సిఫారసులను అమలు చేసి భూమిలేని దళితులకు భూములను పంచాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ముందు డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ।దేవికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు రాజప్ప, ।నివాసులు, హనుమేష్, రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి కారుమంచి తదితరులు పాల్గొన్నారు.

మెనూ పాటించాలి..

వెల్దుర్తి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మధ్యాహ్న భోజన పథకంలో మెనూ పాటించాలని మండల విద్యాధికారి ఇందిర ఆదేశించారు. శుక్రవారం మండలంలో బాలాపురం, తిమ్మాపురం గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలలను తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. సంబంధించిన ప్రశ్నలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

హొళగుంద, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సూచనల మేరకు ఎల్లార్తి ఉరుసు సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా సకల ఏర్పాట్లు చేశామని రాబోయే రోజుల్లో దర్గాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యద ర్శి ఎన్ఎండీ ఫిరోజ్, టీడీపీ మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ అన్నారు. దర్గాను సందర్శించి పవిత్ర చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు సరిహద్దు రాష్ట్రం కర్ణాటక నుండి వేలాది సంఖ్యలో కులమతాలకు అతీతంగా భక్తులు పాల్గొంటారని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ముస్లింల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. అనంతరం దర్గాకు వచ్చే భక్తులకు కేఈ ప్రభాకర్, ఎన్ఎండీ ఫిరోజ్ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి సబిహా పర్వీన్, దర్గా కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్ అహ్మద్, టీడీపీ సీనియర్ నాయకులు ఈడిగ గోవిందు గౌడ్, రాజేంద్ర గౌడ్, వీరన్న గౌడ్,షాపీర్ పాల్గొన్నారు.



ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న కేఈ ప్రభాకర్, ఎన్ఎండీ ఫిరోజ్

మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలి

ఆదోని రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలని ఎఐటీయుసీ నాయకులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. పీపీపీ విధానాన్ని వ్యతిరేకిస్తూ, ఏఐటీయుసీ ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆయనమాట్లాడుతూఈ విధానం ద్వారా మెడికల్ కాలేజీని నిర్వహిస్తే పేదలకు అన్యాయం జరుగుతుందని, కావున అటు చదువు˘ఎరంగా ఇటు వైద్యం పరంగా ప్రజలకు న్యాయం జరగాలంటే ఖచ్చితంగా మెడికల్ కాలేజీని ప్రభుత్వమే నిర్వహించాలన్నారు.

వాహనమిత్రకు సర్వర్ పని చేయలేదు

మద్దికెర సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆటో యజమానుల కోసం రూ.15వేల ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. వాహనమిత్ర పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించడంతో మద్దికెర 4వ సచివాలయంలో సర్వర్ పని చేయకపోవడంతో వాహనమిత్ర పథకానికి ఆటో డ్రైవర్లు వేచి ఉన్నారు. శుక్రవారం స్థానిక నాల్గవ సచివాలయం ముందు వాహనమిత్రకు దరఖాస్తు చేసుకోవడానికి ఆటో యజమానులు వచ్చారు. సచివాలయ ఉద్యోగులు సర్వర్ పని చేయడం లేదని నిర్లక్ష్యం సమాధానం ఇస్తున్నారనీ వాపోయారు. శుక్రవారం ఆఖరి రోజు ఉండటంతో ఎంత సేపు వేచి ఉన్నా సర్వర్ పని చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనమిత్ర పథకానికి గడువు పెంచాలని కోరారు.

పోషకాహారంతోనే తల్లి బిడ్డ క్షేమం..

ఆదోని రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పోషక ఆహారంతోనే తల్లిబిడ్డ క్షేమంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజినమ్మ తెలిపారు. 8వ జాతీయ పోషణ మాసోత్సవాలను మదిరె అంగన్‌వాడి సెంటర్లలో నిర్వహించారుకార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు కరీమున్నిసా, ధనలక్ష్మీ, సుగుణ, వెంకమ్మ, ప్రభావతి, ఉషారాణి, హెల్త్ వర్కర్లు హీరావతి, షహినా, ఆశావర్కర్ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తే అడ్డుకోవడం సిగ్గుచేటు

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ శాంతియూతంగా ధర్నా చేసేందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని డీవైఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ఉమాకాంత్, చిరు, మహేష్, వీరేష్, నాగిరెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్

ఆలూరు, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన ఓటీపీ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఆలూరు సబ్‌రిజిస్టర్ కార్యాలయం వద్ద డాక్యుమెంట్ రైటర్లు పెన్‌డౌన్ కార్యక్రమాన్ని చేపట్టారు. దీంతో రిజిస్టర్ సేవలు నిలిచిపోయాయి. డాక్యుమెంట్ రైటర్లు రాజన్నస్వామి మాట్లాడుతూ ఈ ఓటీపీ విధానం వల్ల డాక్యుమెంట్ తయారు చేసేందుకు ఇబ్బందిగా మారుతుందన్నారు. తద్వారా రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆలస్యమవుతుందన్నారు. అందుకే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని రద్దు చేసేందుకు రెండు రోజులపాటు పెన్‌డౌన్ చేస్తున్నట్లు తెలిపారు.డాక్యుమెంట్ రైటర్లు రవీంద్రస్వామి, సుబ్బయ్య, రాయచోటిస్వామి, ప్రకాష్, రంగనాథ్, రసూల్, లకీ&నారాయణ, ఇంతియాజ్ పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయకండి

మద్దికెర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తూ పీపీపీ విధానాన్ని అమలు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే ఆపాలని వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటయ్యాయన్నారు. అయితే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వీటిని ప్రైవేటుపరం చేయాలని చూడడం మంచిది కాదన్నారు. ఈ సమావేశంలో గంధం చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలి

తుగ్గలి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని పత్తికొండ డివిజనల్ పంచాయతీ అధికారి రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి ఉన్నారు.

నీటి సమస్య తలెత్తనివ్వం

మద్దికెర సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని మద్దికెర గ్రామంలో ని ఆయా వీధుల్లో నీటి సమస్య తలెత్తనివ్వమని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నరేష్, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక మోమిన్ వీధిలో ఎన్నో ఏళ్లుగా నీటి సమస్యతో అల్లాడిపోతున్నా ఆ ప్రాంత వాసులకు నీటి సమస్యను పరిష్కరించి కొళాయిలను ప్రారంభించారు. పంచాయతీ సిబ్బంది నీటిని సక్రమంగా వదలాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మద్దికెర సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వాతావరణం వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ బురుజుల విజయుడు, పంచాయతీ కార్యదర్శి విజయకుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎం.అగ్రహారం గ్రామంలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం చెత్తను పంచాయతీ ట్రాక్టర్లలో వేయాలని కోరారు. ముఖ్యంగా గ్రామంలో జ్వరాలు, దగ్గు, జలుబు ఉన్నాయనీ అన్నారు. ప్రజలు నీటిని వేడి చేసి వడబోసి తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

సహకారంతోనే పరిశుభ్రతకు అవకాశం

ఆదోని టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం పట్టణంలోని కమేల పరిసర ప్రాంతాలలో మునిసిపల్ కమిషనర్ కృష్ణ, హెల్త్ ఆఫీసర్ డా. సందీప్ కుమార్ ఆధ్వర్యంలో పారిశుద్ధ పనులను చేపట్టారు. పారిశుద్ధ కార్మికులతో పాటు సిబ్బంది కలిసి పరిసరాలలోని చెత్తను తొలగించి డంప్ యార్డ్‌కు తరలించారు. కమిషనర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరి సహకారం ఉంటే పరిసరాలు పరిశుభ్రతతో ఉంటాయని అన్నారు. మానవాళి ఆరోగ్యానికి సంబంధించిన పరిశుభ్రతతో ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కిషోర్ పాల్గొన్నారు. అనంతరం నెహ్రూ మెమోరియల్ హైస్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు కమిషనర్ కృష్ణ పరిశుభ్రత ఆవశ్యకతను గురించి వివరించారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న కార్యదర్శులు

దేవనకొండ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని జిల్లా కోశాధికారి శివశంకర్‌సింగ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు రాముడు, రఫీ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జ్యోతి, డిప్యూటీ ఎంపీడీవో గోపాల్‌కు వినతపత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ ఉన్నతస్థాయి హోదాలో ఉన్న జేసి గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు పనిచేయరంటూ తక్కువచేసి మాట్లాడటం తగదన్నారు. కార్యదర్శులు నాగర్జున, నబి, హుస్సేన్, మధుబాబు, రంగమ్మ, సునీల్‌కుమార్, మంజుల, సునీత, ఉన్నారు.

అందుబాటులో వర్మీ కంపోస్టు

మద్దికెర సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వర్మీ కంపోస్టు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, సంబంధిత చెత్త సంపద కేంద్రాల్లో నిల్వ ఉంచామని, కిలో రూ.10కు ఇస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చెత్త సంపద కేంద్రాన్ని తనిఖీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శులు శివకుమార్, సుధాకర్, పరమేశ్వరప్ప, మల్లికార్జున, పాల్గొన్నారు.

ధర్నాను అడ్డుకోవడం సిగ్గుచేటు

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆదోని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ శాంతియూతంగా ధర్నా చేసేందుకు వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటని డీవైఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామన్న అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయం వద్ద ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రంగప్ప, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ఉమాకాంత్, చిరు, మహేష్, వీరేష్, నాగిరెడ్డి, మోహన్ పాల్గొన్నారు.

ఉద్యమాలకు సిద్ధం కావాలి

ఆదోని అగ్రికల్చర్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాలను కలిపి ఆదోని జిల్లా ఏర్పాటుపై ఐక్యతతో ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా సాధన కమిటీ కన్వీనర్ కోదండ పిలుపు నిచ్చారు. శుక్రవారం మంగళ ఆంజనేయ స్వామి దేవాలయంలో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు, రాజకీయ, ఉపాధ్యాయ మహిళ సంఘాలతో సమావేశం జరిగింది. ఆదోని, ఆలూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు. మంత్రాలయం నియోజకవర్గాల అభివృద్ధిని పాలకులు విస్మరించారన్నారు. అభివృద్ధి చేసుకొని విద్య, వైద్యం, పరిశ్రమల ఏర్పాటై యువతకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అన్నారు. ఉద్యమ కార్యాలచరణను ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ జైన్, దేవిశెట్టి సాయిబాబు, సుజ్ఞానమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుకు ప్రతిపాదనలు

హాలహర్వి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గూళ్యం ఆరోగ్య ఉప కేంద్రానికి పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరుకుందని వెంటనే నూతన భవనానికి నిధులు మంజూరు చేయాలని జిల్లా వైద్యాధికారికి ప్రతిపాదనలు పంపామని వైద్యాధికారి మనసూర్‌వలి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలో అత్యధిక జనాభా ఉండే గ్రామమైన గూళ్యంకు ఆరోగ్య ఉప కేంద్రం ఎంతో అవసరమని, నిధులు మంజూరు చేయాలని కోరినట్లు చెప్పారు.

వెల్దుర్తిలో గ్రీవెన్స్

వెల్దుర్తి టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): వెల్దుర్తిలో నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌కు విశేష స్పందన లభించింది. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అత్యధికంగా రెవెన్యూ సంబంధించి అర్జీలు ప్రజల నుంచి వచ్చాయని తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ తెలిపారు. భూసమస్యలు దాదాపు 64, రెవెన్యూ సమస్యలపై 24, సర్వే సంబంధించిన అర్జీలు 8, మండల కార్యాలయం సంబందించిన అర్జీలు, మరో 2 ఇతర సమస్యలపై అర్జీలు ప్రజలు సమర్పించారని తెలిపారు. ఎంపీడీవో సుహాసినమ్మ, డిప్యూటీ తహసీల్దార్ గురుస్వామి, ఆర్ఐ మంజుల, సర్వేయర్ సునీల్, ఆయా శాఖలకు సంబందించిన మండల అధికారులు పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

దేవనకొండ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో చదువురానీ నిరక్ష్యరాస్య మహిళలు 13288 మంది ఉన్నారని వారందరిని అక్ష్యరాసులుగా తీర్చిదిద్దాలని ఎంఈవో తిమ్మారెడ్డి, జిల్లా వయోజన విద్యా సూపర్‌వైజర్ రమణయ్య అన్నారు. స్థానిక మహిళ మండలి సమాఖ్య కార్యాలయంలో వాలంటరీ టీచర్లుకు సమావేశంలో వారు మాట్లాడుతూ నిరక్ష్యరాసులకు అక్షరాలు నేర్పించేలా చుడాలని వాలంటరీ టీచర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. అనంతరం స్త్రీనిధి బ్యాంకు నుండి 25 గ్రామపంచాయతీలకు మంత్ర ఎన్‌వన్‌డీవైజ్‌లు (వేలిముద్ర యంత్రాలు) ఏపీఎం లక్ష్మమ్మ బుక్‌కీపర్లకు అందజేశారు. సీసీలు కర్రెన్న. మల్లేషు, బియం రంగడు,మస్తాన్, యంఎస్‌ఏ శివ పాల్గొన్నారు.

తుగ్గలి: మండలంలో నిరక్ష రాస్యులు ఎక్కువగా ఉన్నారనీ, వారందరికీ విద్యాబుద్ధులు నేర్పించి నిరక్షరాస్యులు లేని మండలంగా తీర్చిదిద్దుతామని ఎంపీడీవో విశ్వమోహన్, ఎంఈవో రమావెంకటేశ్‌గౌడు, ఏపీఎం రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన తుగ్గలి వెలుగు కార్యాలయంలో అక్షర ఆంధ్ర ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పొదుపు మహిళలకు శిక్షణ ఇచ్చారు. ప్రతాప్, వెలుగు సీసీలు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధికి నాబార్డు కృషి



పరిశీలిస్తున్న నాబార్డు జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డి

మద్దికెర, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కర్నూలు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి నాబార్డు కృషి చేస్తుందని జిల్లా నాబార్డు జనరల్ మేనేజర్ సుబ్బారెడ్డి తెలిపారు. శుక్రవారం రూ.22 లక్షలతో నిర్మించిన నాబార్డు కూరగాయల మార్కెట్‌ను పరిశీలించారు. ముందుగా చిరు వ్యాపారుల సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దికెర గ్రామంలో కూరగాయల మార్కెట్ నిర్మించడం వల్ల చిరు వ్యాపారులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. నాబార్డు కింద జిల్లాలో మూడు ప్రాంతాల్లో కూరగాయల మార్కెట్, రైతుబజార్లు నిర్మించడం జరిగిందన్నారు. దాతలు సహకరించి ముందుకు వస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నాబార్డు కింద చాలా ప్రాంతాల్లో అభివృద్ధి చేశామని అన్నారు. మద్దికెర గ్రామంలో మద్దమ్మ కుంట అభివృద్ధి కోసం రూ.30లక్షల ప్రతిపాదనలు కూడా పంపామనీ తెలిపారు. కూరగాయల మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని వ్యాపారులకు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారాలతో నాబార్డు ద్వారా జిల్లాలో మరింత అభివృద్ధి పనులు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారు సుహాసిని, పంచాయతీ కార్యదర్శి శివకుమార్ ఉన్నారు.

రైతులను ఆదుకోవాలి

దేవనకొండ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉల్లి, టమోటా పంటలకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకొవాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె వెంకటేశులు, జిల్లానాయకులు వీరశేకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది రూపాయాలు పెట్టుబడులుగా పెట్టి పంటలు సాగిచేసి మార్కెట్‌కు తీసుకొస్తే ధర పతనం కావడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు. రైతుసంఘం మండల కార్యదర్శి సూరి, ఆశోక్, ఉన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి



గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తున్న పీడీ

క్రిష్ణగిరి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ పీడీ విజయ సూచించారు. శుక్రవారం పౌష్టికాహర మసోత్సావాలలో భాగంగా క్రిష్ణగిరి అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులకు పౌష్టికాహారం అందించారు. గర్భిణులు ఆరోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

హాలహర్వి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): బాపురంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో వరలక్ష్మి శుక్రవారం తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్యం కోసం ప్రభుత్వం మంజూరు చేస్తున్న పౌష్టికాహారాన్ని అందించకుండా పశువులపాలు చేయొద్దని సూచించారు. మెనూ ప్రకారం భోజనం ఇవ్వకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తాగునీటి శుద్ధి జలాలను పరిశీలించారు. కార్యక్రంలో మాజీ సర్పంచ్ నాగేంద్ర, డిప్యూటీ ఎంపీడీఓ నాగరాజు, కార్యదర్శి రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ఇంటింటి సర్వేకు సహకరించాలి

తుగ్గలి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరిస్తే సర్వే వేగవంతం అవుతుందని ఎంపీడీవో విశ్వమోహన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని జొన్నగిరిలో ఇంటింటి సర్వే నిర్వహించి గ్రామ కంఠంలో ఉన్న ఇళ్లను, స్థలాలను కొలిచారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు కార్తీక్ రంగనాథ్, రామాంజనేయులు, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

విలువలతో విద్యను బోధించాలి

దేవనకొండ, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు విలువలతో విద్యను బోధించాలని ఎంఈవో తిమ్మారెడ్డి అన్నారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర డీగ్రీ కళాశాలలో మండలంలో డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులను, పోలీసు ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు జనసేన పార్టీ అధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా తిమ్మారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్రని, విద్యార్థులకు మెరుగైన విద్యనందించాలన్నారు.జనసేన నాయకులు ఉచ్చీరప్ప మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వంలో మెగా డీఎస్సీ నిరుద్యోగులకు వరం లాంటిదన్నారు. ఏఎస్సై రుద్రుడు, సరోజ, బాలకృష్ణ, రామాంజీనేయులు, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు ఈకేవైసీ తప్పనిసరి

హాలహర్వి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఉపాధి కూలీలకు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించాలని ఏపీఓ చక్రవర్తి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈకేవైసీ చేయించకపోతే పనులకు వెళ్లే కూలీలకు చాలా ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుందన్నారు. మస్టర్లలో ఎటువంటి బోగస్ లేకుండా ఉండాలంటే తప్పనిసరిగా ఈకేవైసీ కీలకమన్నారు.

'సీనియర్లకు గుర్తింపు ఇవ్వడం లేదు'

ఆలూరు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): టీడీపీలో ఆవిర్భావం నుంచి పని చేస్తున్న సీనియర్ నాయకులకు తగిన గుర్తింపు ఇవ్వడంలేదని ఆలూరు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి అరికేర బొగ్గుల రాముడు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆలూరులో బొగ్గుల రాముడు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ బలోపేతం, పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం అహర్నిశలు కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా టీడీపీ అధిష్టానం పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న కార్యకర్తలను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు బొగ్గుల ఈరన్న, కోసిగి శ్రీనివాసులనాయుడు, గోపీ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వామ్మో.. విద్యుత్ తీగలు

● ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు
● ఇంటి మిద్దెపై వేలాడుతున్న విద్యుత్‌వైర్లు


సాతనూరులో ఇంటిపై ఉన్న విద్యుత్ స్తంభం

కోసిగి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): కోసిగితో పాటు సాతనూరు, జంపాపురం గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు ఇంటిలోకి చొచ్చుకెళ్లి విద్యుత్ వైర్లు మిద్దెలపై ప్రమాదకరస్థాయిలో వేలాడుతున్నాయి. సాతనూరు గ్రామంలో చర్చి సమీపంలో రేణుక, నాగరాజులకు చెందిన ఇంటి మిద్దెపైన విద్యుత్ స్తంభం ఉందని, విద్యుత్ వైర్లు చేతికందే ఎత్తులోనే ఉన్నాయి. వర్షాకాలంలో ఇంటికి విద్యుత్ సరఫరా అయి ప్రమాదం పొంచి ఉందని బాధితులు ఆందోళన చెందుతున్నారు. జంపాపురం గ్రామంలోని బీసీ కాలనీలో రోడ్డు మధ్యలో రెండు విద్యుత్ స్తంభాలు ఉండటంతో వాహనదారులు విద్యుత్ స్తంభాన్ని ఢీకొని ప్రమాదాలకు గురవుతున్నారు. కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో దొరల కాలనీలో మెయిన్ లైన్ విద్యుత్ వైర్లు ఇంటి మిద్దెలపై వెళ్లడంతో వర్షాకాలంలో గాలి, వానకు నిప్పురవ్వలు గుడిసెలపై ఎగిసిపడుతున్నాయనీ కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్‌అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లను సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.


జంపాపురంలో బీసీ కాలనీలో రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభం


కోసిగిలోని దొరల కాలనీలో ప్రమాదకరంగా ఇంటిపై వెళ్లిన విద్యుత్ తీగలను చూపుతున్న కాలనీవాసులు

భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తాం


చేపట్టాల్సిన పనులపై ఈవోకు వివరిస్తున్న అధికారులు

కౌతాళం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఉరుకుంద ఈరన్న స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ ఈవో వాణి తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ ఆలయంలో చేపడుతున్న పనులపై కర్నూలు దేవదాయశాఖ ఇంజనీయర్లు శ్రీనివాసులు, స్థపతి సుబ్రహ్మణ్యంలు ఈవోతో కలిసి గురువారం రాత్రి ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయంలో సుమారు రూ.5కోట్లతో చేపడుతున్న మాడవీధులు, రూ.2.30కోట్లతో నూతన అన్నదాన షెడ్ల స్థలాన్ని పరిశీలించారు. వీరి వెంట ఇంజనీర్లు రవి కుమార్, మనోజ్ కుమార్ ఆలయ అధికారులు వెంకటేశ్వర్లు, కుమార్, కిరణ్‌లు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకరించాలి



మొక్కలు నాటుతున్న దృశ్యం

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని సెయింట్ జాన్స్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు, ఎన్ఎస్ఎస్ అధికారి రాజశేఖర్‌లు అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాగేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి



మంత్రాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ముందు ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

కోసిగి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల సమయంలో విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షుడు మల్లికార్జున డిమాండ్ చేవారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల మెయిన్ రోడ్డుపై ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంటు 6,400 కోట్ల బకాయిలను విడుదల చేయాలని, అలాగే ఉన్నత విద్యకు శాపంగా మారిన జీవో.77ను రద్దు చేసి డిగ్రీ, ఆన్‌లైన్ అడ్మిషన్లను రద్దు చేసి పాత విధానంలోనే కొనసాగించాలన్నారు. ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థుల సమస్యలు అసెంబ్లీ సమావేశంలో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు తరుణ్, విజయ్, మణి, అజయ్, మల్లికార్జున, దేవేంద్ర ఉన్నారు.

మంత్రాలయం: మంత్రాలయంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలుపై అసెంబ్లీలో చర్చించి ఫీజు రీయింబర్స్‌మెంటు బకాయిలు వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి థామస్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు అరుణాచారి, వీరేష్, నవీన్‌రాజు, అశోక్, వరుణ్, రామ్ మహేంద్ర, రగు, మునిస్వామి, పాల్గొన్నారు.

ఎమ్మిగనూరు రూరల్: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు విష్ణు, అబ్దుల్, ఖాదర్‌లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో దస్తగిరి, సమీర్, రవి, సురేష్, భాస్కర్, ఉదయ్ పాల్గొన్నారు.

హాస్టల్, కళాశాల ఏర్పాటు చేయాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న జైభీమ్ ఎమ్మార్పీఎస్ నాయకులు

మంత్రాలయం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయంలో బాలికలకు ప్రత్యేక హాస్టల్‌తో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జైభీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు చిక్కిం జానయ్య అన్నారు. శుక్రవారం మంత్రాలయంలో ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి జైభీమ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నూర్జహాన్‌లకు వేరువేరుగా వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు అనిల్ కుమార్, సంగటి యోహాన్, మారెన్న, గోపాల్ గర్జి ప్రకాష్, నరసింహులు, ప్రకాష్ పాల్గొన్నారు.

గర్భిణి మృతిపై విచారణ

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో గత పది రోజుల క్రితం గర్భిణి మృతి చెందింది. డీఎంహెచ్‌వో శాంతి కల శుక్రవారం విచారణ చేపట్టారు. ఆమె మా ట్లాడుతూ గర్భిణి ప్రసవం కోసం ఆసుపత్రికి వచ్చి మృతి చెందిందని, మృతిపై అనుమానాలు ఉన్నాయని బంధువులు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామన్నారు. మృతురాలి బంధువుల వివరాలు తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఓటరు జాబితాపై రాజకీయ పార్టీలు కీలకపాత్ర పోషించాలి


మాట్లాడుతున్న ఆర్డో అనూరాధ

మంత్రాలయం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోజకవర్గంలో ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీలు కీలక పాత్ర పోషించాలని మంత్రాలయం ఆర్డో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అనూరాధ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమాదేవి అధ్యక్షతన వివిధ రాజకీయ నాయకులు, బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో తొలగింపు, చేర్పులు, మార్పులు, పోలింగ్ కేంద్రాల్లో మార్పులు వంటి అంశాలపై చర్చించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్‌లో ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గురురాజరావు, ఆర్ఐ జనార్ధన్‌రావు, వీఆర్వోలు ప్రభాకర్, భీముడు, ఆనంద్ పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతి

నందవరం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముగతి గ్రామంలో టీడీపీ నాయకుడు గోవిందు(51) అనే వ్యక్తి శుక్రవారం మృతి చెందాడు. ఉదయం ఛాతిలో నొప్పి వస్తుందని ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడగా అక్కడే మృతి చెందాడు. టీడీపీ రాష్ట్ర నాయకులు ఈరన్నగౌడు, మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి బార్గవ్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు కరెంట్ ఇబ్రహీం, డ్రైవర్ వలీ, కడుబూరి, మాజీ పోస్టు మాస్టర్ సోమశంకర్‌రెడ్డి, వైసీపీ నాయకులు విరుపాక్షిరెడ్డి, తారకరాముడు, రాఘవరెడ్డి, ఉరుకుందరెడ్డి గోవిందు కుటంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

తల్లి పాలు బిడ్డకు అమృతం

మంత్రాలయం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): తల్లి పాలు పిల్లలకు అమృతం అని.. మంత్రాలయం సీడీపీవో రాజేశ్వరి దేవి, తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీవో నూర్జహాన్ అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంత్రాలయంలో అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలతో ప్రతిజ్ఞ చేయించారు. సమావేశంలో సూపర్ వైజర్లు సుమిత్రమ్మ, విజయకుమారి, భాగ్యలక్ష్మిబాయి, వీర గోవిందమ్మ, భీమేశ్వరి, అఖిల, కాత్యాయని, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సొసైటీ రుణాలు

పెద్దకడబూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): రైతులు సొసైటీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ మీసేవా ఆంజనేయులు, సొసైటీ సిబ్బంది మురళీధర్‌రెడ్డి అన్నారు. పెద్దకడబూరులో శుక్రవారం సొసైటీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ సొసైటీలో దీర్ఘకాలిక రుణాలు రూ.కోటి, క్రాప్ రుణాలు రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సొసైటీకి రూ.1.10కోట్లు మంజూరయ్యాయన్నారు. గతంలో రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లించాలన్నారు.

నానో యూరియాతో ప్రయోజనాలు


గోనెగండ్లలో వరి పంటలను పరిశీలిస్తున్న అధికారులు

గోనెగండ్ల, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): నానో యూరియాతో రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఏడీఏ మహ్మద్ ఖాద్రీ, ఏవో హేమలత అన్నారు. గోనెగండ్లలో సాగు చేసిన వరి పైరును వారు పరిశీలించారు. ప్రస్తుతం మార్కెట్‌లో యూరియా బస్తాలకు బదులుగా నానోయూరియా బాటిల్ అందుబాటులో ఉన్నాయని, ఇవి రైతులు వాడాలని సూచించారు.

జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్


మాట్లాడుతున్న నిర్వాహకులు

గోనెగండ్ల, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): గోనెగండ్లలో జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు టీడీపీ నాయకులు నిర్వాహకులు రమేష్‌నాయుడు, జిలానిబాషా, రాంపురం రఫీక్, తెలిపారు. వారు మాట్లాడుతూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌కు మాజీ మంత్రి బీవీ మోహన్‌రెడ్డి స్మరకార్థం పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. 30,000, రెండో బహుమతి రూ. 20,000 ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7013297759, 8142384021లను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో ఐరన్‌బండ బాషా, సందీప్‌నాయుడు, జయపాల్, రవి పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంపై విచారణ చేపట్టాలి

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలోని సంజీవయ్య నగర్‌లో ఉన్న అర్బన్‌హెల్త్ సెంటర్‌లో జరిగిన అగ్నిప్రమాదంపై విచారణ చేపట్టాలని సీపీఐ నాయకులు వీరేష్, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి విజయేంద్ర, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పంపన్నగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అర్బన్‌హెల్త్ సెంటర్‌ను సందర్శించారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్‌యాదవ్, మల్లికార్జునగౌడ్, సుంకన్న, నరసింహులు, రవి, నాగరాజు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: టీడీపీ


రైతులకు ఎరువులు పంపిణీ చేస్తున్న దృశ్యం

నందవరం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈరన్నగౌడు, మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్‌యాదవ్ అన్నారు. మండలంలోని ముగతిలో శుక్రవారం యూరియాను రైతు భరోసా కేంద్రంలో అధికారులు రైతులకు యూరియాను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు బార్గవ్, రామకృష్ణ, కొండయ్య, కడుబూరి, రవి, మంత్రికి రాజు పాల్గొన్నారు.

ఘనంగా మాసోత్సవాలు


చిన్నారికి బాలామృతాన్ని తినిపిస్తున్న దృశ్యం

ఎమ్మిగనూరు రూరల్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు అర్బన్ సెంటర్-1తో పాటు కడిమెళ్ల గ్రామంలో శుక్రవారం 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆయా సెంటర్లలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సురేఖ, నాగలక్ష్మి, భాగ్యలక్ష్మిలు పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు.

మంత్రాలయం: పోషకాహారంతో ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుమిత్రమ్మ అన్నారు. శుక్రవారం సచివాలయం-2లో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవంపై ప్రతిజ్ఞ చేశారు. డా.సుజిత, సీఎస్‌వో రేష్మాలు గర్భిణులు, మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు భీమేశ్వరి, కళ్యాణి, శైలజ, కల్పన, రత్నమ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరులో డాక్యుమెంట్ రైటర్ల పెన్‌డౌన్


నిరసన తెలుపుతున్న దస్తావేజు లేఖరులు

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): దస్తావేజు లేఖరుల రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మిగనూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో ఉన్న డాక్యుమెంట్ రైటర్లు, స్టాంప్ వెండర్లు శుక్రవారం పెన్‌డౌన్ చేశారు. దీంతో వివిద రకాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి కార్యాయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణంలో డాక్యుమెంట్ రైటర్లు నిరసన వ్యక్తం చేశారు. దస్తావేజు లేఖరుల సంఘం అధ్యక్షులు నరేంద్ర, సత్యన్న, వెంకటేశులు భీమిరెడ్డి మాట్లాడుతూ ఆధార్ ఓటీపీ, స్థానిక సంస్థ డేటా బేస్ ఆధారంగా ఇంటి ఆస్తుల రిజిస్ట్రేషన్లు, రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి కార్డు ప్రైమ్ సాఫ్ట్‌వేర్‌లోని సాంకేతిక లోపాల వల్ల దస్తావేజు తయారీకి తీవ్ర జాప్యం జరుగుతుండడంతో ప్రజలకు, డాక్యుమెంట్ రైటర్లకు సమయం వృధా అవుతుందన్నారు. ఈ విధానాలను ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వినోద్, వెంకటేష్, విజయ్, ప్రసాద్,మహేష్, మల్లి, రవి, లచ్చి, నరసింహులు పాల్గొన్నారు.

అనధికారిక లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు పట్టణంలో 120కి పైగా అనధికారికంగా ఉన్న లే అవుట్లను క్రమబద్ధీకరించుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి, టీపీఓ రాజేష్‌లు కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ అనధికారికి స్థలాలు కొన్న యజమానులు ఇంటి నిర్మాణాల అనుమతుల కోసం ఎల్ఆర్ఎస్ చేయించుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్‌పై ఈనెల 22వ తేది శిల్పా కాలనీ, అన్నమయ్య సర్కిల్, 23న లక్ష్మణ్ టాకిస్ ప్రాంతం, మునెప్ప నగర్, 24న ఎద్దుల మార్కెట్, కర్నూలు రోడ్డు, 25న గూడూరు రోడ్డు, మంత్రాలయం రోడు ప్రాంతాల్లో ఎల్ఆర్ఎస్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ మేళాలో సచివాలయం సిబ్బంది లేఅవుట్ల దగ్గరకు ఇంటి యజమానుల దగ్గరకు వెళ్లి పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీకి వెళ్లకుంటే రాజీనామా చేయాలి

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యంలో ప్రజాతీర్పును గౌరవించి వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై చర్చించాలని టీడీపీ నాయకులు కదిరికోట అదెన్న అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ ప్రస్తుతం 8 రోజుల పాటు జరిగే అసెంబ్లీ సమావేశాలకు వైసీపీ ఎమ్మెల్యేలు పాల్గొని తమ ప్రాంత ప్రజా సమస్యల పరిష్కారానికి దీనిని వేదికగా చేసుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీలకు వెళ్లకుండా మెడికల్ కాలేజీల పేరిట ఆందోళన కార్యక్రమం చేపట్టి రాష్ట్రంలో ప్రజల దృష్టిని మరల్చేందుకు జగన్ డైవర్ట్ పాలిటిక్స్‌కు తెర లేపారని అన్నారు.

50 కుటుంబాలు టీడీపీలో చేరిక



టీడీపీలో చేరుతున్న నాయకులు

మంత్రాలయం, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మంత్రాలయం నియోజకవర్గంలోని ఆర్లబండ గ్రామంలో దాదాపు 50 కుటుంబాలు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం మంత్రాలయం మండలం మాధవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాఘవేంద్రరెడ్డి ఆదేశాల మేరకు ఆయన సోదరుడు మంచాల సింగిల్ విండో అధ్యక్షులు రామకృష్ణారెడ్డి టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ వెంకటేశ్, ఉరుకుందు, కురువ కిష్టప్ప, కురువ సుబ్బయ్య, హరిజన ఉలిగ య్య, భీమా, రజ్జు, లింగన్న, వీరేష్, రాఘవేంద్ర, పల్లెపాడు నరసింహతో పాటు మరో 30 కుటుంబాలు టీడీపీలో చేరారు. కార్యక్రమం లో మల్లికార్జున, అయ్యప్ప, చిన్నారయ్య, నిత్యానంద, నారాయణ పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి

కోసిగి, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలో పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎం.వరప్రసాద్ తెలిపారు. పెద్దభోంపల్లి, చిన్నభోంపల్లి గ్రామాల్లో పంట నమోదు కార్యక్రమం పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని రైతు సేవా కేంద్రం అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

రాఘవరాయలకు పుష్పాలంకరణ



మంత్రాలయం, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): వేద పండితుల మంత్రోచ్చారణాలు, మంగళవాయిద్యాల మధ్య రాఘవ్రేంద స్వామి మూల బృందావనానికి బంగారు కవచం సమర్పణతో పాటు విశేష పుష్పాంకరణ, మంచాలమ్మ దేవతకు విశేష పంచామృతాభిషేకం చేశారు.. శుక్రవారం బాద్రపద త్రయోదశి శుభదినాన్ని పురస్కరించుకొని మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు ఆధ్వర్యంలో మఠం పండితులు బృందావనానికి, గ్రామ దేవత మంచాలమ్మకు సుప్రభాతం, నిర్మల విసర్జనం, క్షీరాభిషేకం, తులసి అర్చన, విశేష పంచామృతాభిషేకం నిర్వహించారు.

ప్రభుత్వమే మెడికల్ కాలేజీలను నిర్మించాలి


మాట్లాడుతున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వమే మెడికల్ కాలేజీలు నిర్మించాలని మాజీ ఎంపీ బుట్టా రేణుక అన్నారు. శుక్రవారం ఛలో మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని అడ్డుకోవడానికి ఆరెకల్ దగ్గర మెడికల్ కాలేజీలో నిరసన కార్యక్రమానికి బుట్టా రేణుక, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు బుట్టా ప్రతుల్ తరలివెళ్లారు. బుట్టరేణుక మాట్లాడుతూ ఒకే సారి 17 మెడికల్ కాలేజీలు రాష్ట్రానికి తీసుకువచ్చిన ఘనత వైఎస్ జగన్‌దేనని అన్నారు. మెడికల్ కాలేజీలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు మంచి చేకుర్చాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను ప్రైవేటికరించి కార్పొరేట్ లాభాలకు తాకట్టు పెట్టే ప్రయత్నం జరుగుతోందని, ప్రభుత్వం ప్రైవేటీకరణకు తెచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బుట్టా నీలకంఠ, నాగేషప్ప, కోట కొండ నరసింహులు, నజీర్, బషీరెడ్డి పాల్గొన్నారు.

రెండో రోజూ కొనసాగిన ఉల్లి విక్రయాలు

● మార్కెట్‌కు భారీగా ఉల్లిని తీసుకొచ్చిన రైతులు


మార్కెట్‌కు విక్రయానికి వచ్చిన ఉల్లి

ఎమ్మిగనూరు, సెప్టెంబరు 19(ఆంధ్రజ్యోతి): ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్‌లో రెండో రోజు ఉల్లి విక్రయాలు కొనసాగాయి. శుక్రవారం ఎమ్మిగనూరు, పత్తికొండ, దేవనకొండ, సీ బెళగల్, గొనెగండ్ల, నందవరం, కోసిగితో పాటు ఆయా ప్రాంతాల నుంచి 110 మంది రైతులు శుక్రవారం 700 మెట్రిక్ టన్నులు ఉల్లిని ఎమ్మిగనూరు మార్కెట్‌కు తీసుకొచ్చారు. ఎమ్మిగనూరు మార్కెట్‌లో ఉల్లి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి ఉల్లిని మద్దతు ధర రూ. 1200లకు కొనుగోలు చేయటం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని రోజులు కొనసాగిస్తే బాగుంటుందని పేర్కొంటున్నారు. అయితే ఉల్లి బస్తాలును దించేందుకు అధిక కూలీలు వసూలు చేయడం పట్ల రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. కాగా ఉల్లి విక్రయాలను కడప రిజనల్ డిప్యూటీ డైరెక్టర్ లావణ్య పరిశీలించి రైతులతో మాట్లాడారు. రెండు రోజుల్లో 134 మంది ఉల్లిరైతులు దాదాపు 845 మెట్రిక్ టన్నులు తీసుకొచ్చారన్నారు. ఉన్నతాధికారులు రెండు రోజులు మాత్రమే విక్రయాలు జరపాలని ఆదేశించారన్నారు. ఆమేరకు రెండు రోజులు నిర్వహించామని తెలిపారు.